ఆంధ్రపత్రిక.

The Andhra Patrika, Madras. Regd No. 1118. Vol. 33 FRIDAY 2nd August 1946 No. 106 వెల ఒకఅణా {Founder: K. Nageswara Rao.

316380

ప్రధానికి అసెంబ్లీ సభ్యుల బహిరంగ లేఖ —2-వ పేజీ

నెహ్రూ - జిన్నాలకు వైస్రాయి లేఖ —1-వ పేజీ

కార్యవర్గానికి పేర్లు సూచింపమని నెహ్రూ, జిన్నాలకు వేవేల లేఖ

ఫాసిజం తిరిగి తల ఎత్తకుండా చేయాలి

పారిస్ సమావేశంలో మోలటావ్ ఉద్ఘాటన

నిర్ణయాలు ఎంత మెజారిటీతో జరగాలన్న విషయమై వివాద

పారిస్, జులై 31: "యూరపుశాంతి భద్రతల విషయంలో ఈ సమావేశం అత్యంత ప్రధానపాత్ర వహించవలసివున్నది. శాంతి ఒడంబడికలను తయారుచేయడంలో. పెద్దరాజ్యాల వారు మరో యుద్ధంరాకుండా, నాజీజం ఛాయల నన్నిటినీ నిర్మూలం చేసు నిశ్చయించారు. ఇది నిజంగా సవ్యమైనపని." అని సోవియట్ విదేశాంగమంత్రి, 1946 పారిస్ సమావేశానికి వచ్చిన సోవియట్ ప్రతినిధివర్గ నాయకుడు వ్యాచస్లావ్ మోలటావ్ ఇవ్వాళటి సభలో ఉపన్యసిస్తూ అన్నాడు.

ఇవ్వాళటి సభలో మొదటి ఉపన్యాసం మోలటావ్‌దే. మోలటావ్ ఉపన్యాసం చేయడానికి వేదిక ఎక్కేసరికి సభలో హర్షతరంగాలు చెలరేగాయి.

మోలటావ్ మొత్తం 18 నిమిషాలసేపు ఉపన్యసించాడు.

జర్మనీ, ఇటలీలపక్షాన యుద్ధంలోదిగి, దరిమిలాను తమ ఫాసిస్టు పాలకులను పడద్రోసి మిత్రరాజ్యాలతో చేరిన 5 రాజ్యాలతో చేసుకోవలసిన శాంతి ఒడంబడికలను ఈ సమావేశంవారు పరిశీలించవలసి వున్నదనీ, నిజానికి ఇది 5 శాంతి సమావేశాల వల్ల కావలసిన వ్యవహారం అనీ, దీనిని బట్టి ఇది ఎంత ప్రధానమయినదో, చిక్కుయినదో స్పష్టమవుతుందనీ మోలటావ్ అన్నాడు.

జర్మనీ మిత్రదేశాలుగా యుద్ధంలో దిగినదేశాలే వాటి పరిపాలకుల నేరాలకు బాధ్యతవహించవలసి వుంటుందని మనం స్పష్టంగా తెలుసుకోవాలి. ఇతరదేశాలపై దురాక్రమణ, దండయాత్రా జరిపేవారిని శిక్షించకుండా విడిచిపెట్టరాదు. కొత్తగా దురాక్రమణలూ, దండయాత్రలూ జరక్కుండా ఉండాలని నిజంగా కోరేటట్లయితే ఇది అవసరం. ఈ విషయంలో ఔదాసీన్యం వహిస్తే కొత్త దురాక్రమణలకు సన్నాహాలు చేస్తున్నవారికి సావకాశం కలిగించడమవుతుంది.

నిలవగల శాంతికోసం, దేశాల భద్రతకోసం పూనికతో పోరాడుతున్న దేశాలలో సోవియట్ యూనియన్ ఒకటి.

మొదట జర్మనీ పక్షానవున్న రాజ్యాలు కొన్ని ప్రజాస్వామిక సంస్కరణల ఫలితంగా, యుద్ధం చివరరోజులలో కొత్త మార్గంతొక్కి మిత్రరాజ్యాలకు చాలా సహాయంచేసినమాట మాకు తెలుసు. అందుకనే ఆ రాజ్యాలకు కూడా పరిమితంగా నష్టపరిహారా లిప్పించాలని మేమన్నది.

అయితే, జర్మనీ ఉపగ్రహాలుగా ఉండిన రాజ్యాలపై, ఆ ప్రజల జాతీయ గౌరవానికీ, స్వాతంత్ర్యానికీ భిన్నంగా బయటివారి జోక్యం ఉండడానికి మాత్రం మా రాజ్యం ప్రతికూలం.

రెండవ ప్రపంచయుద్ధం ఫాసిజంనుంచి ఉద్భవించింది. ఫాసిజం నిర్మూలం కావడంతోనే అది ముగిసింది.

మీ ముందుఉన్న శాంతి ఒడంబడికలన్నిటిలోనూ, ఫాసిజం తిరిగి తలఎత్తకుండా అరికట్టవలసిన ఆవశ్యకతలూ, జర్మనీ ఉపగ్రహాలుగా ఉండిన రాజ్యాలలో ప్రజాస్వామ్య పునాదులు గట్టిపడవలసిన ఆవశ్యకతలూ ప్రత్యేకించి ఎందుకు ఉదహరింపబడినాయో ఇందువల్ల వ్యక్తమౌతుంది.

ఫాసిజం తుది చిహ్నాలను రూపుమాపక

(2-వ పేజీ చూడుడు)

మూలవిద్య నేర్పే 7 ఏళ్లూ, ఇంగ్లీషు చెప్పకూడదు

విద్యావిషయిక సమావేశ నిర్ణయాలు

పూనా, జులై 31: విద్యార్థులకు మాధ్యమిక పాఠశాలలలో ప్రవేశించిన మొదటి మూడేళ్లలోనూ, ఇంగ్లీషు నేర్పవలెనా లేదా అన్న విషయమై, పూనాలో ప్రారంభమైన విద్యావిషయిక సమావేశంలో నేటి ప్రొద్దున చర్చించారు. మూలవిద్యాధ్యయనానికి పట్టే ఏడేనిమిదేళ్లలోనూ, ఇంగ్లీషే మాతృభాషయైన విద్యార్థులకు తప్ప మిగతావారికెవ్వరికీ ఇంగ్లీషు బోధించరాదని సమావేశము తీర్మానించింది. కాబట్టి ఈపద్ధతి అమలుజరిగితే, విద్యార్థి ఇంటర్ నాలుగేళ్లకు విశ్వవిద్యాలయంలో ప్రవేశిస్తాడనే వరకు ఇంగ్లీషు అభ్యసించాలనే నిర్బంధం ఉండదు. స్థానిక సంఘాల యాజమాన్యాన నడుస్తున్న ప్రస్తుత ప్రాథమిక విద్యావిధానం అసంతృప్తికరంగా ఉన్నదనీ, ప్రాథమిక విద్యాబోధకు రాష్ట్రీయ ప్రభుత్వాలే బాధ్యత వహించాలనీ, సమావేశమైన వారిలో అధిక సంఖ్యాకులు అభిప్రాయపడ్డారు. నిర్బంధ ప్రాథమిక విద్యావిధానాన్ని ప్రవేశపెట్టడానికి స్థానిక ప్రజల ఉత్సాహ సహకారాలు అవసరమనీ, స్థానికప్రజలకూ కేంద్ర యాజమాన్యానికీ సంబంధ మేర్పరచడానికి ఒక పథకం ఆలోచించాలనీ సభికులు అంగీకరించారు.

విద్యాశాఖా మంత్రులు ప్రాథమిక విద్యాబోధను సమర్థంగా నిర్వహించడానికి సాధనోపాయాలు ఆలోచిస్తున్నారని సమావేశంలో ప్రకటించబడినది. ప్రాథమిక మాధ్యమిక విద్యాబోధకు నిర్ణయింపబడే కార్యక్రమాలలో పిల్లల ఆరోగ్య రక్షణకూ శరీరాభివృద్ధికీ తగిన సాధనములు ఏర్పాటుచేయవలెనని, శ్రీమతి ఆశాదేవి ఆర్యనాయకం ప్రతిపాదించిన తీర్మానమును సమావేశము ఏకగ్రీవంగా ఆమోదించింది.

కాంగ్రెసు కార్యవర్గం

వర్ధా, జులయి 31: గాంధీజీ సేవాగ్రామానికి ఆగస్టు 5 వ తేదీన చేరుతారు. స్నేహులూ పండితుడూ, బాలకృష్ణ కేస్కార్, శ్రీమతి మృదులాబెన్, డాక్టరు ప్రఫుల్లచంద్ర ఆగస్టు 7 వ తేదీన చేరుతారు. ఏర్పాట్లనుగురించి సన్నాహాలు తీవ్రంగా జరుగుతున్నాయి. అ. ప్రె.

తాత్కాలిక ప్రభుత్వంలో కాంగ్రెసుకు 6, లీగ్‌కు 5 స్థానాలు

త్వరగా ఏర్పాటు చేయాలని రాజప్రతినిధి సంకల్పం

వీలైనంతవరకు సంకీర్ణప్రభుత్వాన్ని స్థాపించాలని పైఅధికారుల సూచన

(స్వకీయ విలేఖరి)

ఢిల్లీ, జులై 29: రాజ్యాంగ పరిషత్తును గూర్చిన బ్రిటిషు పథకమును ఆమోదిస్తూ ముస్లింలీగు ఢిల్లీలో చేసిన తీర్మానమును రద్దుచేసికొని యిప్పుడు ఆ పథకమును నిరాకరించుచు తీర్మానము చేసింది. ఈ సందర్భములో వైస్రాయి వేవెలు ప్రభువు ఏమి చేస్తాడు? అనేది ప్రస్తుతం చర్చనీయాంశముగా నున్నది. రాజ్యాంగ పరిషత్తుకు గర్భంలో ఉండగానే ప్రాణం పోయి నిర్జీవ పిండముగా ఉద్భవించేటట్లుగా ఉంది.

కాంగ్రెసు పార్టీవారు న్నూలీను పార్టీవారున్నకలిసిన సంకీర్ణ ప్రభుత్వవర్గమును ఏర్పాటు చేయవలెనని మొదటినుండియు వేవెలు ప్రభువు సంకల్పించియుండెను. కాని రాజ్యాంగ పరిషత్తు పథకమును ఆమోదించినటువంటివారే తాత్కాలిక ప్రభుత్వవర్గములో చేర్చుకోబడుదురని చెప్పెను. ఇప్పుడు ముస్లింలీగు మహమ్మదీయులు నిక్కులు కూడా రాజ్యాంగ పరిషత్పథకమును నిరాకరించి సంబంధంలేకుండా తొలగియున్నారు. అటువంటి సందర్భంలో నిక్కులు మహమ్మదీయులు లేకుండా తాత్కాలిక ప్రభుత్వవర్గము నేర్పాటు చేయుట సాధ్యంకాదు.

మొట్టమొదట కాంగ్రెసున్నూ, లీగున్నూ కూడా రాజ్యాంగ పరిషత్పథకమును ఆమోదించియుండెను. అందువల్ల ఉభయపక్షముల ప్రతినిధులను జేర్చి తాత్కాలిక ప్రభుత్వవర్గమును ఏర్పాటు చేయవలసి యున్నదని వేవెలు సంకల్పించెను. తాత్కాలిక ప్రభుత్వవర్గములో ఉండవలసిన వారి పేర్లను వేవెలు ప్రకటించెను. ఈ పేర్ల జాబితా చూచి కాంగ్రెసు సమ్మతించలేదు. వేవెలు చేసిన పెద్ద పొరబాటు ఇదే. తాత్కాలిక ప్రభుత్వవర్గపు సభ్యుల పేర్లను ప్రకటించి యుండవలసినదికాదు. కాంగ్రెసు తరఫున

2 వ పేజీ చూడుడు

పాలస్తీనాను నాలుగు ముక్కలు చేయడానికి పథకం

బ్రిటిష్ పార్లమెంటులో ప్రకటన

లండన్, జులై 31: పాలస్తీనాను నాలుగు ప్రాంతాలుగా విభజించడానికి తయారైన ఒక పథకం ఇవ్వాళ బ్రిటిషు పార్లమెంటు ఉభయసభలలో స్థూలంగా వివరించబడింది.

ఈ పథకం ప్రకారం యూదు, అరబ్బు రాష్ట్రాలు ఒక కేంద్రప్రభుత్వం కింద విస్తృత స్వాతంత్ర్యం అనుభవిస్తాయి.

పాలస్తీనా విషయమై విచారణ జరిపిన ఆంగ్లోఅమెరికన్ సంఘంవారి సిఫార్సులను పరిశీలించిన ఆంగ్లో అమెరికన్ నిపుణులు ఏకగ్రీవంగా తయారుచేసిన ప్రతిపాదనలలో ఈ పథకం ఒకటి.

లక్షమంది యూదులను వెంటనే పాలస్తీనాకు వలసపోనివ్వాలనీ, ఆతర్వాత కూడా వలసపోనిస్తూ ఉండాలనీ ఆంగ్లో అమెరికన్ సంఘంవారుచేసిన సిఫార్సులను అంగీకరించడానికి ఈ పథకం ప్రకారం వీలవుతుందని ఈ నిపుణులు సూచించారు.

ప్రధాని అట్లీ పారిస్ వెళ్లినందున ఆయన స్థానాన్ని వ్యవహరిస్తున్న హెర్బర్ట్ మారిసన్ ఈ అంశాలను కామన్స్ సభలో చెల్లడిస్తూ, ఈ ప్రతిపాదనలు ప్రాతిపదికగా సమాలోచనలు జరపడానికి సమ్మతిస్తున్నట్లు బ్రిటిష్ ప్రభుత్వం అమెరికా ప్రభుత్వానికి తెలియచేసిందని చెప్పాడు.

ట్రూమన్ ఈ విషయమై, ఈ పథకం తయారుచేయడంలో పాల్గొన్న అమెరికన్ నిపుణులతో చర్చించ నిశ్చయించాడనీ, ఈ పథకాన్ని ఆచరణలో పెట్టడానికి అమెరికా సహకారం అత్యవసరమనీ మారిసన్ అన్నాడు.

అమెరికా అందుకు సమ్మతిస్తే సరే, లేదా, స్థితిగతులను తిరిగి పర్యాలోచించవలసి వుంటుందన్నాడు.

బ్రిటన్, అమెరికాలు మిగతా దేశాలతో కలిసి, జాతి మత వివక్షతలేకుండా, తలదాచుకొనే నెలవులేని వారందరికీ ఆ జెరవు కల్పించాలనీ, ఇందునిమిత్తం ఒక అంతర్జాతీయ కాందిశీక వ్యవస్థను ఏర్పాటుచేయాలనీ నిపుణులను వారు సూచించినట్లుకూడా మారిసన్ అన్నాడు.

కన్సర్వేటివ్ సభ్యుడు ఆలివర్ స్టాన్లీ, మారిసన్ వివరించిన ఫెడరేషన్ పద్ధతి పూర్తి విభజనకంటే చాలా సదుపాయాలతో కూడివున్నదన్నాడు. భవిష్యత్ సంప్రతింపులలో ప్రభుత్వం ఇంతకన్నా స్థైర్యమైన అడుగు వేయాలన్నాడు.

చర్చ లేపుకూడా జరుగుతుంది.

పాలస్తీనా భవిష్యత్తు విషయమై ఇక రెండుమాసాలలో జరుగనున్న సమావేశంలో పాల్గొనవలసిందని బ్రిటన్ పంపిన ఆహ్వానాన్ని సౌదీ అరేబియా అంగీకరించినట్లు తెలియవచ్చింది.

ఈవిధమైన ఆహ్వానాలు గతవారంలో ట్రాన్స్‌జోర్డాన్ ప్రభుత్వానికీ, అరబ్బు లీగులో సభ్యత్వంగల దేశాలకూ వెళ్లాయి.

సమావేశంలో అరబ్బు లెంతమంది పాల్గొనాలి? యూదులెంతమంది పాల్గొనాలి? అన్నివిషయం ఇంకా తేలలేదు.

టెల్ అవీవ్‌లో యూదుల ఇళ్లను సోదాచేయడం చాల జోరుగా జరుగుతోంది. ఇంతవరకు 466 మందిని డిటెయిన్ చేశారు. బ్రిటిష్‌సోల్జర్ల దరీమా, ఏరోప్లేన్ పహరాలూ, ఒకరేడియో ఇవన్నీ దొరికాయి. 13 మంది అరెస్టు చేశారు.

రైల్వేపనివారిజీతముల పెంపకము

పనివారి పెడరేషను సంతృప్తి

మద్రాసు, జులై 31: రైల్వేపనివారికి తాత్కాలిక సహాయము గావించుటకై అ. భా. రైల్వేపనివారి ఫెడరేషన్ రాజీపద్ధతి నొకదానిని సూచించి యుండెను. దానిని రైల్వేబోర్డువారు అంగీకరించిరి. రైల్వేబోర్డువారు ఈ రాజీపద్ధతి నంగీకరించినట్లు నేడు రైల్వేపనివారి ఫెడరేషను ప్రధాన కార్యదర్శి శ్రీ ఎన్. గురుస్వామిగారికి వార్తవచ్చినది.

ఈ ప్రణాళిక ననుసరించి 250 రూపాయిలవరకు జీతములు పుచ్చుకొను రైల్వేపనివారి కందరికి నెలకు 4 రూపాయలు హెచ్చుజీతము లభించును. ఈ హెచ్చుజీతమును 1945 సం॥ జులై 1 వ తేదీ నుండి లెక్కగట్టి యిచ్చెదరు. ఈ హెచ్చింపువల్ల రైల్వేబోర్డువారు వెంటనే 9 కోట్ల 18 లక్షల రూపాయిలు ఖర్చవును. ప్రతి సంవత్సరము 5 కోట్ల 21 లక్షలుఖర్చగును.

ఈ రాజీ పద్ధతిని రైల్వేబోర్డువారు అంగీకరించిరను వార్తను రైల్వేపనివారి ఫెడరేషను సలహా సంఘమువారు సంతోషముతో స్వీకరించిరి.

ఈ స్కీమును తాము అంగీకరించుచున్నట్లువారు రైల్వేబోర్డుకు తంతివార్త నొసంగిరి. అ. ప్రె.

భారతగ్రామాల వృద్ధిచేయాలి

పారిశ్రామిక మంత్రులసభలో గాంధిజీ ప్రసంగం

పూనా, జులై 31: "భారతదేశమునందలి 7 లక్షల గ్రామములను వృద్ధిచేయవలెను. ఈ 7 లక్షల గ్రామములు పరిశ్రమల సుంకారముతో మ్రోగుచుండవలెను. గ్రామములయందే భారతదేశ సంస్కృతి, భారతీయుల జీవితపద్ధతి, సత్సంప్రదాయములు సజీవముగా నున్నవి. బొంబాయి, కలకత్తా మున్నగు మహానగరములు భారతీయుల జీవితపద్ధతికిని, విజ్ఞానమునకును బాహిరములై యున్నవి. మన నగరములు ఒక్కరోజులో అదృశ్యమైన యెడల నేనెంతమాత్రమును దుఃఖింపను. భారతజాన పదములు అదృశ్యమైన యెడల భారతదేశ ఆత్మదేనశించెనని భావించి నేను అపరిమితముగా దుఃఖించెదను' అని నేడిచ్చట జరిగిన పారిశ్రామికశాఖా మంత్రుల సభలో నుపన్యసించుచు గాంధిమహాత్ముడు ప్రకటించెను.

ఈసభను బొంబాయి ఆర్థికశాఖ, గ్రామ పరిశ్రమశాఖమంత్రి శ్రీ నైకంబలాల్ మెహతాగారు సమావేశపరిచిరి. సభకు పంజాబు, ఒరిస్సా, మ॥రా॥ములు, బీహారు రాష్ట్రీయముల పరిశ్రమశాఖ మంత్రులును; శ్రీ ఆచార్య జె. బి. కృపాలనీ, రా॥ సా॥ పట్వర్ధన్, శ్రీ జె. సి. కుమారప్ప, డా॥ భరతన్ కుమారప్ప మున్నగు మహాశయులును వచ్చియుండిరి. బీహారు పరిశ్రమల శాఖామంత్రి కనుంగోగారు అధ్యక్షత వహించిరి.

భారతదేశములో పునర్నిర్మాణము యొక్క (ప్లానింగు) ఆశయ మేమై యుండవలెనను అంశము సభలో చర్చకు వచ్చెను.

ఈ సభలో గాంధిమహాత్ము డుపన్యసించుచు నగరవాసులు గ్రామముల క్షేమలాభములను మనస్సులో నుంచుకొని జీవింపవలెనని, మంత్రులు గ్రామములను అభివృద్ధిచేయుటకై సర్వశక్తులు వినియోగింపవలెనని కోరిరి.

ఈ యుగము యంత్రయుగమని మహాత్ముడు చెప్పుచు యిట్లనెను: "1908 సం॥మునుండి నేను యంత్రముల ఉపయోగమునకు ప్రతికూలుడనుగా నున్నాను. యంత్రముల అభివృద్ధి మానవుని అభివృద్ధిని చంపును. ఈ యంత్రయుగములో పూర్వమనేకవేలమంది చేయుచుండిన పనిని ఒక్కనిచే చేయింపవలెనని వాంఛించుచున్నారు. అనేకవేలమంది నిరుద్యోగులుగా నున్నారను చింతగాని, అనేకవేలమంది తమ పొట్టబోసికొనజాలకున్నారను చింతగాని ప్రజలకు లేకున్నది. ఇట్లు జరుగుట నా కెంతమాత్రము యిష్టములేదు. ప్రతివాడు తన్నుతాను అభివృద్ధి చేసికొను అవకాశము వుండవలెనని నేను వాంఛించుచున్నాను.

న్లానింగు ప్రథమ ఆశయము

భారతదేశములో ప్రతివానికి ఆహారము

2 వ పేజీ చూడుడు

ఇకమీదట తపాలారవాణా జరుగదు

ఫెడరేషన్ సమ్మె ప్రారంభిస్తే పరిస్థితులు పూర్తిగా మారగలవని ప్రభుత్వ ప్రకటన

న్యూఢిల్లీ, జులై 31: ప్రభుత్వము నేడిలా ప్రకటించింది:—తపాలా తంతి ఫెడరేషన్‌వారు కోరిన కొన్ని కోరికలకు ప్రభుత్వము అంగీకరించక పోయినట్లయితే ఫెడరేషన్‌వారు ఆగస్టు 3 వ తేదీ అర్ధరాత్రినుంచి సమ్మె ప్రారంభించడానికి నిర్ణయించారని పత్రికలలో ప్రకటించబడింది.

ఫెడరేషన్ కార్యవర్గ సభ్యులకున్నూ ప్రభుత్వమునకు రాయబారాలు జరుగుతున్నవి.

ఫెడరేషన్‌వారు సమ్మె ప్రారంభిస్తే; మామూలు ఉత్తరాలు దగ్ధరించి అన్నివిధములైన టపారవాణా సౌకర్యములను ఆగస్టు 1 వ తేదీనుంచే తాత్కాలికముగా ఆపుచేయవలసి వస్తుందని ప్రజలకు ముందుగానే హెచ్చరించడం అవసరము. విధాల్లోనూ పోస్టాఫీసుల్లోనూ ఉన్న తపాలా పెట్టెలను సీలుచేయడమౌతుంది. తపాలాఫీసులలో ఈ క్రింది తరగతుల ఉత్తరాలను మాత్రమే స్వీకరించడ మౌతుంది.

(1) అన్నిరకముల ప్రభుత్వపు ఉత్తరాలు.

(2) ప్రజల దగ్గర్నుంచీ రిజిస్టరు చేయబడని విమానటపా ఉత్తరాలు.

(3) సైనిక తపాలా ఆఫీసుల చిరునామాతో సైనికులకు పంపబడేటువంటి రిజిస్టరు చేయబడని ఉత్తరాలు.

ఫెడరేషన్ వారిసమ్మె వాయిదా పడడమో లేక అసలు విరమించుకోడమో జరిగితేనేగాని ఆగస్టు 1 వ తారీఖునుంచీ మళ్లీ ప్రభుత్వ ప్రకటన జరిగేవరకూ తపాలా పెట్టెలలో ఉత్తరాలు వేయవద్దని ప్రజలను హెచ్చరిస్తున్నాము.

సమ్మె కట్టడమే గనక తటస్థిస్తే ప్రజలకు టెలిఫోన్ టెలిగ్రాఫు సౌకర్యాలు కూడా బాగా తగ్గిపోతవి.

పోస్టల్ సమ్మె విరమణ

కొత్తప్రతిపాదనకు పనివారి ఆమోదం

న్యూఢిల్లీ, ఆగస్టు 1: తపాలా, తంతి పనివారి సంఘాల ఫెడరేషన్‌వారి సర్వసభ్య సమావేశం ఇవాళ లాహిరిచౌదరి అధ్యక్షతను జరిగింది. ప్రభుత్వంవారి కొత్త ప్రతిపాదనల నంగీకరిస్తూ తీర్మానించారు. ఆ కారణంగా ఆగస్టు 3 అర్ధరాత్రిన ప్రారంభం అయ్యే సమ్మె విరమింపబడింది.

బొంబాయిలో డాల్వీకీ, కృష్ణప్రసాదుకూ జరిగిన సంప్రతింపుల ఫలితం ఇంకా తేలలేదు. ఇంతవరకూ సవ్యంగానే ఉన్నట్లు డాల్వీ ప్రకటించాడు.

సమాధానానికి పునః ప్రయత్నం

బొంబాయి, ఆగస్టు 1: తపాలా తంతి శాఖ డైరెక్టరు జనరల్ అయిన శ్రీకృష్ణప్రసాద్‌గారు ఇవాళ ప్రొద్దున డాల్వీగారితో రాయబారాలు ప్రారంభించారు. బొంబాయి లెజిస్లేటివ్ కౌన్సిలు అధ్యక్షులైన ఎమ్. ఏమ్. పక్వాసాగారు అస్వస్థతగా ఉన్నందున, సంభాషణలు వారి నివాసంవద్దనే జరుగుతున్నవి. వారు వీలైనంత సమాధాన వైఖరే అవలంబించ గోరుతున్నారనీ, జీతములూ, సెలవులకూ పనిగంటలకూ సంబంధించిన నిబంధనలూ, ఈ రెండు ముఖ్యవిషయాలే పరిష్కారం కావలసియున్నవనీ, మిగతా కోరికలను పరిష్కరించడంలో ఆటంకే ఇబ్బంది ఉండదనీ డాల్వీగారు అన్నారు.

ఈరెండు ప్రధానాంశాల విషయంలోనూ అత్యంతపరిష్కారం సాధించగలందులకై కృష్ణప్రసాద్‌గారికి ప్రభుత్వము కొన్ని ప్రత్యేకాధికారాలిచ్చిందని అనుకుంటున్నాడు.

ఇరిత్రియాలో ప్రజల తిరుగుబాటు

తమ రాష్ట్రాన్ని ఇతియోపియాలో చేర్చాలని ఆందోళన

అస్మారా, జులయి 31: తమ రాష్ట్రాన్ని ఇతియోపియాలో చేర్చాలని ఇరిత్రియా ప్రజలు నేడు పురవీధులలో గొప్ప ప్రదర్శనలు చేసారు. అరబ్ ఇళ్లపై రాళ్లు రువ్వి తలుపులు బద్దలుకొట్టారు. పోలీసులు ఇందుకు బాధ్యులైన నాయకులు అయిదుగుర్ని అరెస్టుచేసారు. నాయకులను విడిపించుకోవాలని ప్రజలు పోలీసులారీలను ముట్టడించారు. ఇంతలో సుడాన్ సైనికులు వచ్చినారు. పోలీసులు జన సమూహాన్ని చెదరగొట్టినారు.

ఇరిత్రియా ఆఫ్రికాలోని ఇటలీవలస దేశములోని భాగం. అగ్రరాజ్య సంఘటనం తయారుచేసిన సంధిషరతులు ప్రకారం, ఇటలీ ఈ ప్రాంతంపైతన ఆధిపత్యాన్ని వదులుకోవలసి ఉంది.

సామ్మర్సెట్టుజట్టుతో పోటీ

భారతీయులు 64 పరుగులకు అందరు అవుటయిరి

టాంటన్, జులై 31: సామ్మర్సెట్టు జట్టుతో పోటీలో భారత క్రికెటు యోధులు 1 వ ఇన్నింగ్సులో అతి తక్కువగా 64 పరుగులకే అందరు అవుటయినారు.

పటౌడి 29 ముస్టాక్ అలీ 20 పరుగులు చేశారు. సామ్మర్సెట్టుజట్టు 5 గురికి 242 పరుగులు గావించెను.

భోపాల్ సన్యాసి కేసు

ప్రివీ కౌన్సిల్ తీర్పు

లండన్, జులై 21: భోపాల్ సన్యాసీ కేసులో రాజుకు అనుకూలంగా, ఎస్టేటుకు ఆయన హక్కును గుర్తిస్తూ నిన్నను ప్రివీకౌన్సిల్‌వారు తీర్పు చెప్పారు.

ఈకేసు విచారణ ప్రివీకౌన్సిల్‌లో 28 రోజులు జరిగింది. కలకత్తా కోర్టులూ దాదాపు రెండున్నర సంవత్సరాలు జరిగింది. 1500 మంది సాక్షులు విచారింపబడినారు. ఈకేసు పాతిక సంవత్సరాల క్రిందట ప్రారంభమైంది.

భోపాల్‌రాజు రాజా నరేంద్రనారాయణ్‌రాయ్‌గారు మరణించారనీ, ఆయన శవాన్ని చితిపైఉంచి నిప్పంటించగా, తరువాత వర్షంవచ్చి అగ్ని చల్లారగా ఆతనికి తిరిగి ప్రాణంవచ్చి, అప్పట్నుంచీ దాదాపు పన్నెండేళ్లు అలా తిరుగుతూ ఉండగా పూర్వస్మృతి కలిగెననీ, అంతకాలం అలా భోపాల్ సన్యాసిగా తిరుగుతూ ఉంది తానేనని తనఆస్తి తిరిగి తనకు రావాలనీ నరేంద్రనాథ్ నారాయణ్‌రాయ్ ఈకేసువేసారు.

ఈయన భార్య, తనభర్త అప్పుడే మరణించాడనీ, శవదహన సంస్కారాన్ని అప్పుడే పూర్తి అయినవనీ, ఆస్తి తనదేనని వాదించింది.

గవర్నమెంటు ఉద్యోగులకు బతకటానికి తగిన జీతం ఉండాలి

మదరాసు, జులై 31: "మద్యనిషేధం ఉండినా లేకపోయినా మాకు ఎక్కువ జీతం కావాలి." "మా ఆహార సమస్యను మొదట పరిష్కరించండి, ఇతర సమస్యలు తనిచ్చగా పరిష్కారం అవుతవి" గవర్నమెంటు ఉద్యోగులు తిండికిలేక మాడిపోతున్నారు కాని కాంగ్రెసు ప్రభుత్వం నిద్రపోతున్నది. మాకు బతకటానికి తగిన జీతం కావాలి. అంతకుమించి మేము ఎక్కువ ఆశించడంలేదు. అనే వాక్యాలు గల ప్రకటనలు ఫోర్టుసెంటు జార్జిలో కౌన్సిలుహాలు ఎదుట యీదినం ప్రదర్శింపబడినవి.

ఇప్పుడే వచ్చినవి

10" స్వీవు ఇంగ్లీషు టేబుల్ ఫ్యాసులు కొద్దిగా వచ్చినవి.

వాడుకదారులకు మాత్రమే అమ్మబడును.

గమ్యస్థానానికి చేర్చుటకు వెల రు. 8కి

ఆర్డరుతో పూర్తి మొత్తము పంపుడు.

M/s LEELA STORES,

C/o. Post Box No. 1203, MADRAS.

నోటీసు

మద్రాసు స్మాల్ కాజ్ కోర్టు
సూట్ నెం. 1021/1946

వాదులు:—టి. కె. బంగారుచెట్టి అండ్ కో.
ప్రతివాది:— పి. శివలాల్ మర్చెంటు, సూలూర్పేట.

ప్రతివాదిమీద లానా చేపీలు తాలూకు రూ 420 లకు చేయబడిన పై దావా 16-8-46 న ప్రొద్దాని జడ్జిగారియెదుట విచారణకు వాయిదా వేయబడినది.

టి. కృష్ణమాచారి,
వాదుల తరఫు అడ్వకేటు.

ప్రకటన

సత్తెనపల్లి తాలూకా నుదురుపాడు కాపరస్తులు దొడ్డా బసివిరెడ్డి దత్తకుమారుడు రామిరెడ్డి యిందు మూలకముగా సమస్త జనులకు తెలియపరచడము ఏమనగా నా దత్తు తండ్రి బసివిరెడ్డి నా పేరటకి ది 2-8-45 న దత్తస్వీకార పత్రిక వ్రాయించి రిజిష్టరుచేసి యిచ్చి, ఆయన చిన్న అల్లుడైన సానికొమ్ముచిన కోటిరెడ్డి వగైరాల ప్రోత్సాహమునులన, నన్ను నష్టపరచ వలయుననే దురుద్దేశ్యముతో నా కుటుంబము తాలూకు స్థిరచరాస్తులను పరాధీనము చేయవలయుననియు, లేనిబాకీలు సృష్టించవలయుననియు ప్రయత్నము చేయుచున్నాడు. అవియేవియు నన్నుగాని నా ఆస్తినిగాని ఎల్విధముగాను బైందుచేయరని యిందు మూలకముగా తెలియపరచడమైనది.

దొడ్డా రామిరెడ్డి,
నుదురుపాడు, 27-7-1946.

నోటీసు

విశాఖపట్నము సబు కోర్టులో
O. S. 138/35. D. M. C. Cocanada
E. P. 130/45.

Transferee Decreeholder: అప్పల్ల వీరభద్రం.

ప్రతివాదులు: నందగిరి వెంకటరామదాసు పంతులుగారు వగైరా 2 వ ప్రతివాది.

పై నెంబరు 2-వ ప్రతివాదిగారి తాలూకు యీ దిగువ వివరించిన స్థిరాస్తులు 1946-వ సంవత్సరం అక్టోబరు 11-వ తేదిని పగలు 11 గంటలు లగాయతూ సాయంత్రము 5 గంటలు వరకు కోర్టువారి సమక్షమందు బహిరంగముగా వేలం కాబడును. కావలయువారు వచ్చి వేలములో పాడు కోవలయునని యిందుమూలముగా తెలియపర్చడమయినది. పూర్తి వివరములు వలయువారు ట్రాన్సఫర్ డిక్రీ హోల్డరు అడ్వకేటుగారి ఆఫీసులో తెలుసుకొనవలెను.

వేలం స్థిరాస్తులు వివరము

1 Item

విశాఖపట్నం డి॥ భీమునిపట్నం సబ్ డి॥ యిలాకా ముకుందపురం అగ్రహారము. Inam title deed No. 1244 యందు 500-0 లు పర్మితి క్వ్రిటెంటు రు 77-0-0 లు కట్టు బడి రు 31-1-0 లు శిస్సులు రు 101-0-0 సాలీనా రాబడి రు 2,900/-లు.

ఇందులో శ్రీ వేణుగోపాలస్వామివారి తా॥ మెట్టు యి 9-51 ట్లు, పల్లం యి 8-29 ట్లు మొత్తము యి 17-32 ట్లు గాక మిగతా యావర్తు గ్రామము.

2 Item

భీమునిపట్నం సబు డి॥ యిలాకా శిర్లపాలెము గ్రామము తా॥ యినాం పట్టా నెం 1247 రు యి 185-0 లు పర్మితి క్వ్రిటెంటు రు 17-6-0 లు శిస్సులు రు 38-1-6 సాలీనా రాబడి రు 1,200/లు

3 Item

డిటో సబ్ డి॥ యిలాకా బోనిగ్రామం తా॥ యి 80-0-0 లు పర్మితి. క్విటెంటు రు 3-8-0 లు, కట్టుబడి రు 8-0-0 లు శిస్సులు రు 14-10-7 లు. సాలీనా రాబడి రు 400/-లు.

N. B:-పైని వివరించిన 1 లగాయతు 3 అయిటమ్ల ఆస్తి పైని చేంకా మెర్ల రామన్నగారు విశాఖపట్నం సబు కోర్టులో O. S. 25/1928 నెంబరున పొందిన డిక్రీ 20-9-43 తేదిని పువ్వాడ సత్యనారాయణగారు ట్రాన్సఫర్ పొందినారు. సదరు తనఖా డిక్రి మొత్తం అసలు వృద్ధులు రు 80,000/-లుకు లోబడి వేలం కావలెను.

కోర్టువారి మదింపు రూ 5,000/-లు.

4 Item

భీమునిపట్నం సబు డి॥ యిలాకా శిర్లపాలెం గ్రామంలోని పెంపటి యిండ్లకు పక్కా పూరియిండ్లకు నుయ్యి కాళీ స్థలం. తూ॥ పు॥ 32 గజములు, ఉ॥ దు॥ 40 గజములు.

కోర్టువారి మదింపు రు 1,250/-లు.

5 Item

డిటో సబు డి॥ డిటో గ్రామంలో కాళీ స్థలం. కొత్తలు తూ॥ పు॥ 18 గజములు. ఉ॥ దు॥ 38 గజములు.

కోర్టువారి మదింపు రు 350/-లు.

E, A. Narasinham,
Advocate for Transferee Decreeholder.

గంటల పంచాంగం

వ్యయ సం॥ శ్రావణ శు॥ పంచమి 1946 సం॥ ఆగస్టు 2 శుక్రవారం

శు॥పంచమి ప 11-0 మొదలు రా 12-30 వర్జ్యం ప 8-8 ల 9-49 కు.

శు॥ షష్ఠి ఆగస్టు 3 శనివారం

శు॥ షష్ఠి ప 11.52 చిత్త రా 2-25 వర్జ్యం ప 9-9 ల 10-53 కు.

ఆంధ్రపత్రిక
వ్యయ సం॥ శ్రావణ శు॥ పంచమి
శుక్రవారము

శాంతి ఒడంబడికలు

అక్షరాజ్య ఆశ్రిత దేశములతో మిత్రరాజ్యములు చేసుకొనదలచిన సంధిషరతులు పారిసులో జరుగుచున్న 21 రాజ్యముల సమావేశమున చర్చకు రానున్నవి. షరతుల సవరించుటకు ఈ సమావేశమునకు అధికారము లేదు. కాని ఈ సంధి షరతుల అమలు జరుపుటవలన రానగు ఫలితములను మాత్రము అనుభవింపవలసియుండును. అగ్రరాజ్య చతుష్టయము తయారు చేసిన ఈ ముసాయిదాను పారిస్ సమావేశము చర్చించుటవలన కలుగు ప్రయోజనము ఏమియు లేదు. పారిస్ సమావేశము అసలు ఎందుకు జరుగుతూ ఉన్నదనే ప్రశ్నకుకూడ తృప్తికరమైన సమాధానము లభించుటలేదు. ఇది శాంతి సమావేశము కాదు. ఈ సమావేశము "1946 పారిస్ సమావేశము" అని నిర్వచనము చేసిరి. ఈ సమావేశ నిర్ణయముల కెట్టి అధికారము, ప్రాధాన్యము ఉండునో మున్ముందు తేలవలసియున్నది.

శాంతి, భద్రతల రక్షణబాధ్యత గత సంవత్సరము శాన్ ఫ్రాన్సిస్కోలో ఏర్పడిన ప్రపంచ రాజ్యముల సమితిపై నున్నది. శాంతి రక్షణ బాధ్యత, భారమును వహించువారికి, అట్టిశాంతి స్థాపనలో బాధ్యత ఉండవలెను. ప్రపంచరాజ్య సమితి యందు దాదాపు యాభైరాజ్యములకు సభ్యత్వమున్నది. కాని పారిసు సమావేశమున అందు సగముమంది అయినను పాల్గొనుటలేదు. పారిస్ సమావేశము కేవలము "పరిహారముల" సమావేశముగనే పరిణమించుచున్నది. అక్షరాజ్యముల నోడించుటకు హెచ్చుగ అత్యధికముగ, ఫలప్రదముగ తోడ్పడినవారే ఈ సమావేశమునందు పాల్గొనుచున్నారు. కనుక ఈ సమావేశము కేవలము యుద్ధాంతమును ప్రకటించుటకును, యుద్ధమునకు ఎక్కువగ నష్టపడిన మిత్రరాజ్యముల కెట్టి పరిహారము, ఎంత రావలసియున్నదని మాత్రము తేల్చును.

అయితే భవిష్యత్తు శాంతికి పరిహారముల సమస్యాపరిష్కారము చాల ముఖ్యమైనది. గత సంగ్రామానంతరము జర్మనీ విషయమున మిత్రరాజ్యములు అతి కఠినముగ ప్రవర్తించుటే ద్వితీయ ప్రపంచ సంగ్రామమునకు ప్రధానకారణము గాకున్నను, ప్రముఖకారణమని రాజ్యాంగ వేత్తలందరు అంగీకరించిరి. వర్సెల్సులో జరిగిన పొరబాట్లు తిరిగి జరుగరాదని కూడ హెచ్చరికలు చేసిరి. కాని మొన్నను ప్రకటితమైన ఇటలీ, రుమేనియా, బల్గేరియా, హంగరి, ఫిన్లండు సంధి షరతులను పరిశీలించిన, గత సంగ్రామానంతరపు మిత్రరాజ్యముల దృక్పథమునకు, ధోరణికి, ఇప్పటి దృక్పథము, ధోరణికి, ఎట్టి వ్యత్యాసము లేనట్లు స్పష్టమగుచున్నది.

జర్మనీతో చేరి యుద్ధమునకు దిగిన రాజ్యములు, తమ పాలక వర్గచర్యలకు పూర్తి బాధ్యత వహింపవలసి యున్నదని పారిస్ సమావేశమున సోవియట్ విదేశాంగమంత్రి మాలటాఫ్ ప్రకటించెను. కొత్త దురాక్రమణలను, దండయాత్రలను నివారింపవలెనన్న వెనుక అట్టి దురాక్రమణలు దండయాత్రలు సాగించిన వారిని శిక్షింపకతప్పదని, శిక్షించుట అవసరమని కూడ రష్యా విదేశాంగ మంత్రి తెలిపెను. కాని యుద్ధారంభదశలో మిత్రరాజ్యనాయకుల ప్రకటనలు ఇందుకు పూర్తిగ భిన్నముగ నున్నవి. మార్షలు స్టాలిన్, విన్‌స్టన్ చర్చిల్ ప్రభృతులు శత్రుదేశ ప్రజలను నుద్దేశించి, తాము నిర్మూలింప నిశ్చయించినది యుద్ధకారకులగు నాజీ, ఫాసిస్టు ముఠాలను గాని ఆయా దేశీయులను కాదని, ప్రజలపై తమ కెట్టి విరోధము లేదని ప్రకటించిరి. కాని ఇప్పుడా పరిహారముల చెల్లింపవలసిన బాధ్యత, భారమును ప్రజలే వహింపవలసియున్నది. యుద్ధము జరుగుచున్న కాలమున తమ దేశ ప్రభుత్వము వీరిని విపరీతమగు బాధలకు గురిచేసినది. ఇకముందు అనుభవింపవలసిన బాధలకు కారకులు వేరుగాని బాధలుమాత్రము వెనుకటంతటి దుర్భరముగను ఉండును.

పరిహారముల పొందుట, విధించుట మానవత్వమునకు విరుద్ధము. స్థిరశాంతి స్థాపనకు ప్రబల నిరోధము. యుద్ధ సాధనోత్పత్తి పరిశ్రమలను, ముడిపదార్థములను ఆయా దేశములకు లభింపకుండ చేయుట సబబుకావచ్చును. కాని పాలకుల చర్యలకు పాలితులు శిక్షించుట ఏ శిక్షాస్మృతినిబట్టిన్ని ధర్మముగ, న్యాయముగ కన్పించదు.

ఇటలీ విషయమున అగ్రరాజ్య చతుష్టయము విధించిన షరతులను గమనించిన భవిష్యత్ ప్రమాదమును నివారించుటకంటె, అగ్రరాజ్యములు స్వప్రయోజనమునకు ఎక్కువ ప్రాధాన్య మిచ్చినట్లు కన్పించుచున్నది. అల్బేనియాను స్వతంత్ర రాజ్యముగ చేయుటయు, డొడకనీస్ దీవుల తిరిగి గ్రీస్‌కు ఇప్పించివేయుటయు, ఆఫ్రికాలోనిలిబియా, ఇరిట్రియా సోమలిలాండ్ పై ఆధిపత్యమును తొలగించుటయు, అవసరము కావచ్చును, సమర్థనీయము కావచ్చును. కాని కొంత భాగమును యుగస్లావియా కిప్పించుట, ఫ్రాన్స్ - ఇటలీ, యుగస్లావియా - ఇటలీ సరిహద్దుల మార్పు విషయమున అగ్రరాజ్యముల వైఖరి మాత్రము పక్షపాతముతో కూడుకొనినదని చెప్పవలసియున్నది.

ఇదేవిధముగ రుమేనియా, హంగరీల సరిహద్దుల మార్పు విషయమున కూడ జరిగినది క్రిందటి సంగ్రామానంతరము యూరపు రాజ్యముల సరిహద్దుల నిర్ణయము, కొత్తరాజ్యముల స్థాపన ద్వితీయ సంగ్రామమునకు చాలవరకు కారణములైనవి. ఈ బాధ్యత అగ్రరాజ్య చతుష్టయముపై నుంచుటకంటె ప్రపంచ రాజ్యసమితి పరముచేయుట ఉచితము. అవసరముకూడ. లేకున్న తిరిగి అగ్రరాజ్యములు అల్పరాజ్యముల నుపయోగించుచు, తృతీయసంగ్రామమునకిప్పటి నుండియే సన్నాహములు చేయుచుండురు. అగ్రరాజ్య వ్యూహమున అల్పరాజ్యములు కేవలము పావులవలె పరిణమించి, తమ స్వాతంత్ర్యమును కోల్పోయి, ప్రపంచశాంతి భద్రతలకు ప్రతిబంధకములుగ ఏర్పడును. యుగస్లావియా, బల్గేరియాల విషయమున రష్యా అనుసరించిన వైఖరి గ్రీస్, ఇటలీలవిషయమున బ్రిటన్, అమెరికా, ఫ్రాన్సులు అనుసరించిన విధానము ఈ విషయమును స్పష్టము చేయుచున్నవి. ప్రమాదము పరివ్యాప్తముగాక పూర్వమె తొలగించుటవసరము.

పారిస్ సభ

(1-వ పేజీ తరువాయి)

పోతే శాంతిభద్రతల సంరక్షణం దుస్సాధ్యమవుతుంది. అని మోలటావ్ అన్నాడు.

స్పెయిన్ ప్రజలను ఫ్రాంకో ప్రభుత్వం బారినుండి విముక్తిచేసేందుకు ప్రజాస్వామిక రాజ్యాలు సహాయపడే తరుణం దగ్గర పడిందనీ, విదేశాంగ మంత్రుల సంఘం వారు ప్రధాన సమస్యల పరిష్కారం విషయంలో తమ నిర్ణయాలను ఇతరులమీద రుద్ద తలచలేదనీ, సమష్టిగా ఆలోచించి, సమాధానంతో నిర్ణయాలు చేయాలనే తలిచిందనీ అతడు అన్నాడు.

అయితే, ప్రస్తుతం సోవియట్ ప్రభుత్వంఅంటే ఆకారణ ద్వేషంగల ప్రతీపశక్తులు విదేశాంగ మంత్రుల సంఘం నిర్ణయాలకు ప్రతికూలంగా పనిచేస్తున్న విషయాన్ని తోసిపుచ్చడానికివీలు లేదన్నాడు.

పెద్దరాజ్యాల మధ్య స్నేహభావం పోయిందనే ఉద్దేశంతో ఆశక్తులు ఊహాగానం చేస్తున్నాయన్నాడు.

ఒడంబడికలలోని షరతులను ప్రతినిధులందరు సమగ్రంగా చర్చించ వచ్చుననీ, ఎవరి అభిప్రాయాలను వారు నిర్భయంగా వెల్లడించ వచ్చుననీ అన్నాడు. ఒడంబడికల తుది రూపం తయారు చేసేటప్పుడు ఆ అభిప్రాయాలను దృష్టిలో పెట్టుకొని పనిచేయడమవుతుందన్నాడు.

బ్రెజిల్ ప్రతినిధి వర్గ నాయకుడు మాట్లాడుతూ, ద్వేషం, ప్రతీకారం వీటి ప్రమేయం లేకుండా శాంతిస్థాపన జరగాలన్నాడు. పెద్ద రాజ్యాలు, చిన్న రాజ్యాలు అన్న భేదం లేకుండా, పరస్పర గౌరవం, విశ్వాసం, మైత్రి ఆధారంగా ఏర్పడే న్యాయమైన శాంతిని స్థాపించడంలో పాల్గొనాలన్నది తప్ప బ్రెజిల్‌కు మరే ఆశయమూ లేదన్నాడు.

సభ 3 గం సేపు జరిగింది. పిమ్మట రేపు సాయంకాలం 4 గం. వాయిదా పడింది.

కార్యక్రమ నిబంధనల విషయమై తగాదా

పారిస్ సమావేశంలో జరిగే నిర్ణయాలు మూడింట రెండువంతుల మంది ఆమోదంతో జరగాలని అగ్రరాజ్య చతుష్టయ విదేశాంగ మంత్రులు చేసిన సిఫార్సును అంగీకరించడమా త్రోసి పుచ్చడమా అన్న విషయం ఇవ్వాళే 21 రాజ్యాల కార్యక్రమ నిబంధనల పరిశీలన సంఘసమావేశంలో చర్చకు వచ్చింది. దీనిమీద పెద్దరభస రేగింది. ఆస్ట్రేలియా ప్రతినిధి ఎవాట్ ఆ నిబంధనకు తీవ్రప్రాతికూల్యం తెలిపాడు. సోవియట్ యూనియన్‌కు ప్రతికూలంగా స్థిరమైన మెజారటీ సంపాయించేందుకు ఎవాట్ ప్రయత్నిస్తున్నాడని మోలటావ్ అన్నాడు. సాధారణ మెజారటీ ఉండాలనడం సోవియట్లకు అననుకూలమనీ, ఈ విషయం చాలా ప్రధానమైనదనీ, ఒక నిర్దిష్ట మెజారటీతో జరిగిన నిర్ణయానికి ఎక్కువ విలువ వుంటుందనీ అతడన్నాడు.

హాలెండు, గ్రీసు ప్రతినిధులు ఎవాట్ పక్షాన మాట్లాడారు. యుగోస్లావియా ప్రతినిధి మోలటావ్‌ను బలపరిచాడు. ఆస్ట్రేలియాను కూడా సమావేశానికి ఆహ్వానించాడు.

సమావేశం చాలాసేపు జరిగి, ఒక నిర్ణయానికి రాకుండానే వాయిదా పడింది.

మద్రాసు శాసనసభల కాంగ్రెసు పక్షం

పూర్ణ మద్యనిషేధం గూర్చి చర్చ

చెన్నపురి, ఆగస్టు 1: మద్రాసు శాసనసభల కాంగ్రెసుపక్ష సమావేశం నిన్న సాయంత్రం 5 గం॥ లకు గౌ॥ ప్రకాశం పంతులుగారి అధ్యక్షతను జరిగింది. అక్టోబరు 1 వ తేదీనుంచీ రాష్ట్రంలో సంపూర్ణంగా మద్యనిషేధాన్ని అమలు చెయ్యవలెనని ఒక దరఖాస్తును వ్రాసి కొందరు సభ్యులు తోడి సభ్యుల సంతకాలు తీసుకుంటున్నారు. తీర్మానాలు సేరుగా పార్టీలో తీసుకురావటానికి, మంత్రివర్గ విధానాన్ని రూపు తీర్చటానికి, మంత్రుల విధానాల విమర్శ చేసేందుకు మార్పించటానికి సభ్యులకు హక్కు ఉన్నది అనే సవరణను శాసన సభల నిబంధనావళిలో తేవడానికికూడా మరొక దరఖాస్తును పార్టీ నాయకునికి పంపడానికి సంతకాలు చేయిస్తున్నారు.

శ్రీ వైద్యనాథ అయ్యరుగారు బడ్జెటుపై చర్చను ప్రారంభిస్తూ ఇల్లా చెప్పారు:-ఎన్నికవేళ ప్రజకు మనమిచ్చిన వాగ్దానం ప్రకారం ఎప్పుడు మనమంత్రి వర్గము వచ్చునా? ఎప్పుడు మద్యనిషేధము అమలు జరుగునా? మన కష్టములు ఎప్పుడు గట్టెక్కునా అని ప్రజలు ఎదురుచూచుచున్నారు. అటువంటి సమయమున నాల్గు జిల్లాలలోనే ఈ ప్రణాళిక నమలుచేసిన అది నమ్మకద్రోహముకాదా? గ్రామోద్ధరణకు హరిజనోద్ధరణకు నాల్గుకోట్లు మామూలుగానూ, మరి నాల్గు కోట్లు రిజర్వులోంచి ఏర్పాటుచేసి ఉంచినారు. గాంధీ ఆసహాయోద్యమమును ప్రారంభించిన నాటినుంచి మద్యనిషేధము, మద్యనిషేధము అని ఆందోళన చేసిన మన చేతుల్లోకి ప్రభుత్వము వచ్చినతోడనే మద్యనిషేధము అమలు చేయుటకన్న గ్రామోద్ధరణ మేమున్నది. హరిజనోద్ధరణకు కోటి ఇవ్వనిండు. హరిజన శ్రేయస్సును నాకన్న హెచ్చుగా అభిలషించు వారెవరు? మిగతా కోట్లు 24 జిల్లాలలో 24 ఫిర్కాలలో అమలు చేసెదమనుచున్నారు. జిల్లాకు దాదాపు 40 ఫిర్కాలు ఉన్నవి. ఇంతడబ్బు తీసుకుపోయి ఒక్క ఫిర్కాపైనే వెచ్చించిన మిగతా ఫిర్కాలన్నీ ఏమి కావలెను? అందువల్ల ఆ స్కీమేమో చెప్పకుండా వెచ్చించే విధమేమో నిర్ణయించకుండా ఇన్ని కోట్లు ఒప్పగా ఏర్పరచి ఉంచుట ఆర్థిక సూత్రముల నెరిగినవారు చెయ్యరు. అంతకన్న ఈ మొత్తమును అట్లుంచి గ్రామోద్ధరణలో అగ్రగామి అయిన మద్యనిషేధమునకే ప్రాధాన్య మివ్వవలెను. అంతవరకు గ్రామోద్ధరణకు నెయ్యో లక్షో టోకెను గ్రాంటు నేర్పాటు చెయ్యవచ్చును."

శ్రీ కల్లూరు సుబ్బారావు:— ఒక కోటి రూపాయల టోకెను గ్రాంటుగా ఏల ఏర్పరచరాదు" (నవ్వు).

శ్రీ వైద్యనాథఅయ్యరు: "అది ఆచారము కాదు. పన్నులు వసూలు చేసుకొనుచూ నిషేధోద్యమము రాష్ట్రమంతటా అమలుచెయ్యలేదని అడ్వయిజర్ల రాజ్యమును నిరసించితిమి. వారికన్న ప్రజాప్రభుత్వము మేలుగ ప్రవర్తించవలెను కదా! మూడేండ్లలో ముగింతుమను మాటలు చాలవు. ఒక్క పెట్టున రాష్ట్రమంతటా పెట్టవలెనని ప్రజఘోషించుచున్నది. ప్రభుత్వము, మంత్రిగారు దూరదృష్టితో ప్రశాంత మనస్కతతో ఈసంస్కరణను అమలు చెయ్యవలసి ఉండును. ఈ రెండు విషయములపై ఈ మీటింగులో ఓటు తీసుకొననిదే బడ్జెటు ముందుకు నడుపుటకు వీలులేదు. ప్రజాక్షేమమే, ప్రజాహితమే మమ్మీ కార్యమునకు ప్రేరేపించినది కాని, వేరేదియు కాదు."

వి. సి. పళనిస్వామి గౌండర్ గారు రాష్ట్రమంతటా మద్యనిషేధము రావలెనన్నారు.

గౌ॥ డేనియల్ థామస్ గారు ఇల్లా చెప్పారు: ఉద్రేకము, ఆవేశములు తొండనించినపుడు యుక్తాయుక్త వివేచనజ్ఞానము నశించును. అది నశించినపుడు యథార్థ పరిస్థితుల గ్రహించు శక్తి పూజ్యమగును. ఈసభలో వివిధపార్టీలు, తమ తమ కక్షల కారణంగా ఆవేశమును, ఆక్రోశమును ప్రదర్శించుచున్నారు. సంపూర్ణ మద్యనిషేధము ఒక సాలున ఆచరణ యోగ్యమా? అందలిసాధకబాధకము లేమి? ఈడిగవాండ్రకు గీత గీసేవారికి ఈ ఔషధసమయంలో పనిపోతే, వెంటనే పనిచూపించగలమా? ముందువెనకలు చూడవద్దా? ఔషధిశాచి తనదీర్ఘకరాళబాహువుల రాష్ట్రమున నలుదిశలా చాచుచున్నదే? ప్రజలందరికి ముందు ఆహారము చూపించవద్దా? ఎతి అంటే ప్రతి అంధామనే ఎత్తులో ఉంటే అదే ప్రజాహితాభిలాష కాదు. మద్యనిషేధమును అమలుచేసినా మనటతో సరిపోలేదు. నొంగ పారాయి వండకుండా చూడవలసి ఉన్నది. చేసినామంటే చేసినామనే పనులు పనికిరావు. ఒక కార్యమునకు పూనుకుంటే అది సమగ్రముగా, క్రమముగా, సాంతముగా జరుగవలసి ఉన్నది. మూడేండ్లలో మద్యనిషేధమును ముగించుటకు మంత్రివర్గమువారు నిర్ణయించినారు. వారార్థమైనగాక, ప్రజాహితార్థమై శాసనసభ్యులు తమ విమర్శలు యుక్తముగా నుండునట్లు చూడవలెను. ఉద్రేకమును కట్టిపెట్టి, పగ్గాలుపట్టి ప్రశాంతులై, ప్రతిమనుష్యహృదయములతో సభ్యులు న్యాయమును దర్శించవలెనని కోరుచున్నాము.

రాష్ట్రకాంగ్రెసు సంఘాధ్యక్షులు సంప్రదించ నిర్ణయించుట మంచిదని కె. సుబ్రహ్మణ్యంగారు అనగా, ఏది మేలో నిర్ణయించేశక్తి మనకు లేకపోలేదని అన్నా ప్రగడ కాశేశ్వరరావుగా రన్నారు.

కల్లూరి, వరదాచారిగార్లు తమిళ తెలుగు భాషలలో ఇల్లా చెప్పారు:—అడ్వయిజర్ల ప్రభుత్వంవారు మద్యనిషేధాన్ని ఎత్తివేసే ముందు దొంగసారాయి కేసుల బనాయించి రిపోర్టుల పంపవలసిందిగా క్రింది ఉద్యోగులకు ఉత్తర్వులు చేశారు. వారు అల్లారిపోర్టులు పంపారు. వీరు నిషేధాన్ని చాలించారు. ఉద్యోగుల ప్రవృత్తి అల్లా ఉన్నది. అది ఒక్కరోజులో మారేదికాదు. రాజగోపాలాచారిగారు గూడా వెనక ఒక్కగంటలో మద్యనిషేధం పెట్టరాదన్నవారే. మద్యనిషేధం వద్దంటూన్నవారెవరూ లేరు. ముందూ వెనకా యోచించుమంటున్నారు. ఔమంవచ్చి ప్రజలు అన్నానికి మాడుతూంటే ముందు అన్నానికి ప్రాధాన్యం ఇస్తామా, మద్యనిషేధానికిస్తామా? సావధానంగా యోచించి మాటలాడితే ఈకుట్రలకు తావుండేదికాదు.

శ్రీ కల్లూరు సుబ్బారావుగారిల్లా చెప్పారు: ఏదేవుని పేరిట, ఏధర్మముపేరిట ఏదినులపేరిట మద్యపానమును నిర్మూలించెదమని ఎన్నికవేళ నియోజకవర్గములకు హామీఇచ్చి ఉన్నామో, దానిని పాలించుట మనధర్మమై ఉన్నది. అడ్వయిజర్ల ప్రభుత్వముకూడా మద్యనిషేధమును రద్దుచేసినా, ప్రజాభీతిచే, ప్రజాప్రభుత్వము వచ్చినవెంటనే మద్యనిషేధం నమలుచేయనన్న కారణముచే, కొత్తపన్నులరిజర్వులముట్టకుండా అట్లనే ఉంచినారు. వారికున్న గౌరవము వారికున్న అభిమానము, మనకు ఉండవలదా? ఔషధము దాపురించనున్న సమయమున డబ్బునీ లోటు భర్తీచేయుట కేల వేలెత్తి ప్రభుత్వవర్గమును వెచ్చింపవలెనని వరదాచారిగారనుచున్నారు. ఔషధమన్న వరదాచారి కేమి తెలుసును (నవ్వు) అనంతపురం మండలము నుంచివచ్చిన మాకు తెలియును. కూటికి లేక, రాళ్లుకొట్టి, నాల్గుడబ్బులు సంపాదించుకొని, కొనుటకు గింజలు దొరకక, కడుపునిండక, ఇంతకల్లును త్రాగి, కడుపు నింపుకొని, రోడ్లపై పొర్లు దీనజనముబాధ ఎవరికి తెలియును? (హర్షము) అట్టి అభాగ్యులెందరో మంత్రి కరంత్‌గారి కారున కడ్డుగూపడి మాగతి ఏమి అని అడుగుట వారు కండ్లార కాంచినారు.

"ఆవేశముతో ఉద్రేకముతో నేడు కబుర్లు చెప్పువారము మేముకాదు. నిన్నగాక మొన్న కాంగ్రెసునచేరి, మంత్రి పదవులుపొంది భేషజము, ఆవేశము తెచ్చుకొన్నది. మేమా, మంత్రిగారా? (హర్షం) పాతకేంద్లు ఇదేపాటగా ప్రచారముగా పెట్టుకొన్న మేమిూమాటలు ఆవేశముతో పలుకుటలేదు. కల్లుత్రాగించి, ప్రజల పాపులచేసి, విశాచములుగా ప్రజలపై పవటట మీకు చెల్లునా? (హర్షము) ఈ సముద్రపు కోస్తానుంచి ఆకోస్తాకు యావత్తు రాష్ట్రమున మద్యనిషేధమును పెట్టినారన్న గౌరవము, కీర్తి ప్రతిష్ఠలు ప్రకాశము ప్రభుత్వమునకే దక్కుగాక. (హర్షము) ఇక గ్రామపునర్నిర్మాణమా? అవశ్యము జరుగవలసినదే. కాని ఏ నూగ్గమున జరుగవలెనో ముందు మాకు చెప్పవలసియున్నది. తెలుసుకొనుట మాహక్కు. దీనికిముందు మంత్రుల బుర్రల పునర్నిర్మాణము జరుగవలసియున్నది. (నవ్వు) గ్రామోద్ధరణకు ఎన్ని కోట్లు ఖర్చు పెట్టినను కొదవు వారుండరు. పద్ధతియే సరియైన పద్ధతి కావలెను. మద్యనిషేధముకన్న తక్షణము జరుగగల గ్రామోద్ధరణము లేదు (దీర్ఘహర్షము)

నేలం సుబ్రహ్మణ్యంగారు కాంగ్రెసుకు వేసిన ఓటు కల్లు సిశాచి నాశేనాని కిచ్చిన ఓటని చెప్పి, ఇప్పుడు దాన్ని అమలుచేయక పోతే ఓటర్లకు ఎట్లు మొహము చూపించ గలమని అడిగిరి.

శ్రీ గిరిగారి ప్రతిపాదనపై పార్టీ మీటింగు ఆగస్టు 1 వ తేదీ మధ్యాహ్నము రెండు గంటలకు అధ్యక్షులు వాయిదా వేశారు.

ప్రధానికి బహిరంగ లేఖ

మదరాసు, జులయి 31: మదరాసు ఎసెంబ్లీ సభ్యులగు శ్రీ వైద్యనాథయ్యర్, శ్రీ ఏ. కాశీశ్వరరావుగారలు ప్రధాని టంగుటూరు ప్రకాశంపంతులుగారికి ఒక బహిరంగ లేఖవ్రాయుచు, భూదీఉత్పత్తి, గ్రామపునర్నిర్మాణము, హరిజనాభ్యుదయము అను పేర బడ్జెటులో మొత్తము గ్రాంటులు కోరినందుకు తీవ్రమగు అసమ్మతి దెబుతీయుచున్నారు.

గాంధిజీ సలహా

1 పేజీ తరువాయి

లభించునట్లు ప్లానింగు ప్రథమలక్ష్యమై యుండవలెను. బట్ట, ఇతర అవసరములు ఆహారము తరువాతివిగా నుండవచ్చును. భూమిని అభివృద్ధి చేయవలసినదే. కాని ట్రాక్టర్లు మున్నగు యంత్రములవల్ల దాని నారము పిండుట నాకు యిష్టములేదు." అని మహాత్ముడనెను.

భారతదేశములో నిర్మింపబడు యంత్రముల బారినుండి, విదేశీయములగు యంత్రములబారి నుండి గ్రామముల నెట్లు రక్షింపవలెను? అను ప్రశ్నకు సమాధానమొసంగుచు "గ్రామస్థులను ప్రోత్సహించి, వారి మనస్సులను మార్చి, వారు యంత్రములదాకికి దూరముగా నుండునట్లుచేయు టొక్కటే యిందుకు మార్గము" అని మహాత్ముడు చెప్పెను.

వేవెల్ లేఖ

(1 పేజీ తరువాయి)

(షెడ్యూల్డు తరగతుల ప్రతినిధులతో సహా) 6 గురు ప్రతినిధు లుండవలెననియు ముస్లిం లీగు తరఫున 5 గురు సభ్యులుండవలెననియు సంఖ్యాప్రమాణమును మాత్రమే నిర్ణయించి యుండవలసినది. ఆ సంఖ్యా పరిమితిలో ఉభయపక్షాలవారు తమకు తోచిన వారిని నియమించుకో వలెనని చెప్పవలసినది. తాను చేసినపని పొరబాటు అని వేవెలు గ్రహించి మూడో పర్యాయము ఆ తప్పును సవరించుకొనుటకు ప్రయత్నించినట్లుగా స్పష్టమగుచున్నది. జిన్నాకు వెహురూపు వేవెలు వ్రాసిన ఉత్తరములలో లీగును కాంగ్రెసునూ తమ కిష్టమైన వారిని పై జెప్పిన సంఖ్యా ప్రమాణములో నిర్ణయించుకో వలెనని వ్రాసెను. ఇతర అల్పసంఖ్యాక సంఘముల తరఫు ప్రతినిధులను అనగా ఒక సిక్కును ఒక భారతీయ క్రయిస్తవుణ్ని బహుశః ఒక ఆంగ్లో యిండియనును నియమించే విషయములో కూడా వేవెలు ప్రభువు కాంగ్రెసుతోను లీగుతోను సంప్రతించుచున్నాడని పొడగట్టుచున్నది.

ఈ సారి తాత్కాలిక ప్రభుత్వవర్గముతో చేరుటకు కాంగ్రెసు సిద్ధము కావచ్చు. ముస్లిం లీగు నిరాకరింపవచ్చు. అట్టి స్థితిలో ముస్లింలీగ్ చేరకపోయినప్పటికి తాత్కాలిక ప్రభుత్వవర్గమును వేవెలు ప్రభువు ఏర్పాటుచేయవలసినదని కాంగ్రెసు పట్టుదల వహించవచ్చును. ఇది వరలో లీగ్‌కు కలిగిన పట్టింపు యీసారి కాంగ్రెసుకు కలుగవచ్చు.

ఉభయ పక్షాల మిశ్రమ ప్రభుత్వవర్గము ఉండవలెననియే లండనులోని బ్రిటిషు అధికారుల అభిప్రాయ మై యున్నది. కాని, రాజ్యాంగ పరిషత్పథకమును ఆమోదించినటువంటి ఏ ఒక్క పార్టీ ప్రతినిధులతోనైనను తాత్కాలిక ప్రభుత్వవర్గము నేర్పాటుచేసి కార్యకలాపమును సాగించవలెననియే ఢిల్లీ అధికారులు ఆతురతజెందుచున్నారు.

ఏమైనప్పటికి యీ వారంలో యీ వ్యవహారమంతా తేటతెల్లమవుతుంది.

ఇందుకు తాముబాధ్యతవహింపజాలరని, ద్రవ్యము దుబారాయగుట తప్పదానివల్ల ఎట్టి ప్రయోజనమూ ఉండదని చెప్పుచున్నారు. గవర్నరుచే మంజూరుచేయబడిన బడ్జెటు క్రమమైనదని, తాత్కాలికముగానది పనికివచ్చునని ద్రవ్యము దుబారాచేయు ఏర్పాట్లు లేకపోవుట దానియందలి సుగుణమని చెప్పుచున్నారు. నాల్గుజిల్లాలయందు మాత్రమే గాక రాష్ట్రమంతట మద్యనిషేధమును అమలుచేయవలెనని కోరుచున్నారు.

నేతేనేయునట్టి, వడుకునట్టి మిల్లులను, భారీ ఎత్తున వడుకు పండించు పనిని ప్రభుత్వమువారు తమ క్రిందికి తీసికొనవలెనని ఈ ఉభయులూ కోరుచున్నారు.

నిన్న పార్టీసమావేశమునందు చదివిన రెండు తీర్మానములను త్రోసివేయుటయు, వాని విషయమై పార్టీవారి అభిప్రాయము కనుగొనకపండుటయు అక

నోటీసు

కృష్ణా జిల్లా బోర్డు మాధ్యమిక ఉన్నతపాఠశాలలకు 1946-47 సంవత్సరములో కావలసిన సుమారు రు 20,000 విలువగల (Furniture) కొయ్యసామానులు సప్లయి చేయుటకు 5-8-46 తారీఖున 3-30 గంటలవరకు జిల్లా బోర్డు ఆఫీసులో టెండర్లు తీసికొనబడును. టెండరు ఫారము వగైరా వివరములు సదరు ఆఫీసుకు వ్రాసి పొందవచ్చును.

జిల్లాబోర్డుఆఫీసు, చిలకలపూడి. 18-7-46. } ఎం. హుమయూన్, ప్రెసిడెంటు.



కాపలెను

మ్యాచిస్ పెట్టెలు అమ్ముటకు ఇచ్చికను కొర్దిమంది ప్రతినిధులు నియమింపబడుదురు. వివరములకు వెంటనే వ్రాయుడు. Standard Match Industries Ltd. Mysore.

కెమికల్స్

ఎస్సం సాల్ట్ బి. సి. డి కమర్షియల్
ఫెరస్ సల్ఫేట్
జింకు సల్ఫేట్
బోరాక్స్
డిస్టిల్డు వాటర్.
బోరిక్ సూపర్ ఫాస్ఫేట్.
రెడీ మిక్స్డ్ పెయింటు.
వివరములకు:
నేషనల్ కెమికల్ ఇండస్ట్రీస్,
కాట్పాడి
నార్తు ఆర్కాటు జిల్లా.

RAJAHMUNDRY MUNICIPALITY.

Form N.o 5.

Notice of Publication of Notification No. 1 under rule 34 (a) of the Madras Town Planning rules.

THE FOLLOWING NOTIFICATION was published on 13—7—46 on the notice board of the office of the Rajahmundry Municipal Council.

(1) It is hereby notified under section 10 of the Madras Town Planning Act, 1920, (Madras Act. vii of 1920) that the Municipal Council of Rajahmundry, passed under sub-section (1) of section 9, the following resolution at its meeting held on 4—7—46.

Under section 9 (1) of the Madras Town Planning Act. 1920 (Madras Act. vii of 1920) the Municipal Council of Rajahmundry, decided to prepare a (Town Planning) Improvement scheme, in respect of the area described hereunder bounded by

North:—From the junctiou of Northeast corner of T. S. No. 112 of Block 5 of Ward 3 towards East along the Southern boundary of T. S. No. 101 of block no. 4 of ward 3 and along the Southern boundry of T. S. No. 1631 of block 40 of ward 4 to meet the Northeast corner of T. S. No. 1638 of block no. 40 of ward 4.

East:—From the above said Northeast corner of T. S. No. 1638 of block no. 40 of ward no. 4 running Southwards along the Eastern boundary of T. S. Nos. 1638, 1639, 1649, 1662, 1683, 1126, 1160, 1188, 1195, 1197, 1198, 1254, 1275, 1276, 1281, 1280, 1319, 1355, 1364, 1363, 1393, 1476, 1477, 1478, 1479, 1469, 1470, 1471, 1473, 1636, 1542, 1543, 1544, 1545, 1546, 1569, 1570, to 1578, of ward no. 5 and T. S. Nos. 4, 5, 6, 42, 50, 51, and to meet the Southeast corner of T. S. no. 60 of ward no. 6.

South:—From the junction of Southeast corner of T. S. no. 60 of ward 6 running along the Northern boundary of T. S. no. 116 of ward 6 to meet the Southwest corner of T. S. no 37 of ward 6 and running Southwards along the Eastern boundary of T. S. no. 113 of ward 2 and thence towards Southwest to meet the Northeast corner of T. S. No. 555 of ward 2 and then running along the Southern boundary of T. S. no. 159 of ward 2 till it meets the Northeast corner of T. S. no. 542 of ward 2.

West:—From the above said Northeast corner of T. S. no. 542 of ward 2 running towards North along the Western boundary of T. S. nos. 183, 184, 139, till it meets the North east corner of T. S. no. [illegible] and along the Northern boundary of T. S. No. 140 to meet the Southwest corner of T. S. No. 63 and thence along the Western boundary of T. S. No. 63, 62 of ward no. 2 and along the Western boundary of T. S. no. 633, 617 to meet the Northeast corner of T. S. Nos. 643, 570, 520, 517, 516, 504, 473, 472. 457, 458 437-A. 437-B 439, 440, 441, 380, 381, 144, 160, 186, 188, 189, 193, 131, 130, 116, 113, of ward 3 and to meet the above said Northeast corner of T. S. No. 113 of ward No. 3.

A copy of the plan of the area included in the scheme (Map No.1) will be kept for inspection during office hours of the Municipal Office.

(2) Under Section 17 of the Madras Town Planning Act, 1920. no person may erect or proceed with any building or work on or enter into or carry out a contract in respect of land within the area included in the scheme without applying for and obtaining permission from the Municipal Council or the responsible authority.

(3) Under Section 23 of the Madras Town Planning Act 1920, whereby the making of a town planning (Improvement) Scheme the value of any property has increased or is likely to increase, the Municipal Council shall be entitled to recover from the owner of such property an annual betterment contribution for such term of years (after the publication of a notification of the Government sanctioning the scheme., under Scheme 14) and at such uniform rate as may be fixed in the scheme. Under sub-section (1) of Section 25, such betterment contribution shall be a first charge on the property on which it is due, subject to the prior payment of land revenue, if any, due to the Government thereon, and shall be paid in half-yearly instalments of onehalf of the amount fixed for the year.

(4) Under rule 66 of the Madras Town Planning rules.

1. Whenever the title of any person primarily liable to the payment of the betterment contribution, in respect of any premises or over such premises is transferred, the person whose title is transferred and the person to whom the same shall be transferred shall, within three months after the execution of the instrument of transfer or after its registration if it be registered or after the transfer is affected, if no instrument be executed, give notice of such transfer to the Executive authority.

2. In the event of the death of any person primarily liable as aforesaid the person to whom the title of the deceased shall be transferred as heir or otherwise shall give written notice of such transfer to the Executive Authority within one year from the death of the deceased.

3. The notice to be given under the rule shall be in such form as the Executive Authority may direct and the transferce or the person to whom the title possess, as the case may be, shall, if so required be bound to produc before the Executive Authority any documents evidencing the transfer of succession; and

4. Every person who makes a transfer as aforesaid without giving such notice to the Executive Authority shall, in addition to any other liability which he incurs through such neglect, continue liable for the payment of the betterment contribution assessed on the premises transferred until he gives notice or until the transfer shall have been recorded in the Municipal register but nothing in the rule shall be held to effect.

(a) The liability of the transferee for the payment of the saio contribution.

(b) The prior claim of the council under sub-section (1) of section 25.

P. S. VASUDEVAN,
Commissioner 16-7-'46.
& Executive Authority.

Municipal Office,
Rajahmundry,
D/17-7-1946.

మదరాసుకౌన్సిలు

బడ్జెటు ప్రతిపాదన

మదరాసు, జులై 31: మదరాసు కౌన్సిలు యీదినం మధ్యాహ్నం 3 గంటలకు ఫోర్టుసెంటుజార్జిలో అధ్యక్షుడు శ్రీ ఆర్. వి. రామకృష్ణరాజుగారి అధ్యక్షతను సమావేశమైనది. మొదట నామినేటెడ్ సభ్యుడు శ్రీ పి. ఆర్. కే. శర్మగారు రాజభక్తి ప్రమాణం గైకొన్నారు.

ప్రశ్నోత్తరాలు ముగిసిన తరువాత ప్రధాని ప్రకాశంగారు 1946-47 సం. బడ్జెటును ప్రతిపాదించారు.

ప్రశ్నల సమయమున యీక్రిందివాటికి సమాధానం తెలుపబడెను.

ప్రభుత్వోద్యోగుల జీతాలను అలవెన్సులను సవరించుటానికి ఒక కమిటీ నియమింపవలెనను సూచనచేస్తు శ్రీ ఆర్. సూర్యనారాయణరావు అడిగిన ప్రశ్నకు ప్రధాని యిల్లా సమాధానం చెప్పాడు. ప్రభుత్వోద్యోగులకు ప్రస్తుత పరిస్థితులు అనుసరించి కనీసజీతం తరువాత స్కేళ్లు ఎంత ఉండాలనిన్నీ అలవెన్సులెంత యివ్వాలనిన్నీ మున్నగు విషయాలను విచారణచేసి సిఫార్సుచేయవలసిందిగా జీతాల సవరణకమిటీ కోరబడెను. కమిటీవారు విచారణముగించి తమసూచనలను నివేదించియున్నారు. ఆ నివేదిక సభ్యులకు అందజేయబడును.

అబ్దుల్ లతీఫ్ ఘనీ ప్రశ్నకు రెవిన్యూ మంత్రి బదులు చెబుతూ గిండిసర్జాపు పండములపై పన్నువల్ల 1943-44 సం.లో రూ. 6.69 లక్షలు 1944-45 సం.లో రూ. 10.53 లక్షలు 1945-46 లో రూ. 18.25 లక్షలు ఆదాయం వచ్చిందని తెలిపాడు.

హౌస్ సర్జనుల నియామకం విషయమై ఆర్. సూర్యనారాయణరావు వేసిన ప్రశ్నకు ఆరోగ్యశాఖా మంత్రిణి యిల్లా సమాధానం చెప్పింది. వైద్యపట్టాలుగల వారికి సర్జనులుగాను వైద్యులుగాను శిక్షణ మొసగుటకు సాధ్యమైనంతవరకు అవకాశం యివ్వబడుచున్నది. హౌస్ సర్జన్లను ఆసుపత్రుల సూపరింటెండెంటుగా సర్జనుజనరలు నియమిస్తున్నాడు. ఎక్కువసంఖ్యవారికి యీ శిక్షణము యిచ్చుటగూర్చి గాని వారికి శిక్షణకాలంలో యిచ్చే ఉపకారవేతనం హెచ్చించుటకుగాని ఎట్టి ప్రతిపాదనలూ లేవు. ఈ ఉద్యోగాలకు కులాలక్రమం అనుసరించి అర్హత గలవారినే సాధ్యమైనంతవరకు నియమించడం జరుగుచున్నది.

హౌస్ సర్జన్ల పరిస్థితులు సంతృప్తికరంగా లేవనేభావం వ్యాపించియున్న సంగతి ప్రభుత్వానికి తెలుసాయని డా॥ సర్ ఏ. లక్ష్మణస్వామి మొదల్యారు అడిగిన ప్రశ్నలకు ప్రస్యుత్తరం తెలుపుతూ ఆ విషయమును ప్రభుత్వం ఆలోచించగలదని ఆరోగ్యశాఖామంత్రిణి చెప్పినది.

నూతులు త్రవ్వటానికి ధన సహాయం

నూతులు త్రవ్వటానికి ధనసహాయం గూర్చిన ప్రశ్నకు రవిన్యూమంత్రి యిల్లా సమాధానం చెప్పాడు.

నూతులు త్రవ్వటానికి ప్రభుత్వంయింత కాలం యిచ్చిన ధనసహాయం చాలదని అనేకచోట్లనుండి విజ్ఞాపనలు అందినవి. ఆయాప్రదేశాలుబట్టి ఖర్చులో హెచ్చుతగ్గులు ఉండుననే విషయము ప్రభుత్వానికి తెలుసు. ఈపని నిమిత్తమై ప్రభుత్వం ఒక కొత్తస్కీము ఆలోచించి యున్నది. ఆయా జిల్లా పరిస్థితులనుబట్టి నూతులు త్రవ్వటానికి ఎంతఖర్చు పట్టుననే విషయము మొదటను నిర్ణయంగా తెలుసుకొని అట్టిమొత్తాలను సబ్సిడీగా యికమీద యివ్వడమునను. ఋణాలకు ఎట్టిగరిష్ఠ పరిమాణములేదు. ధనసహాయం చేసేముందు రైతునుండి ఎట్టివిధమైన తాకట్టు తీసుకోడం లేదు. రైతుపాలే ద్రవ్యసహాయం అతడు చెల్లింపగలడనే అభిప్రాయం ఆసామ్ము మంజూరుచేసే ఆఫీసరుకు కలిగితే చాలు.

ప్రభుత్వం స్వయంగా కొత్తనూతులు త్రవ్వడంగాని, పాతవాటిని మరమతు చేయడంగాని చేయ సంచలేదు.

ప్రశ్నోత్తరాల కాలం అయిన తర్వాత ప్రధాని బడ్జెటు ఉపన్యాసమును చదవాడు. ఆ ఉపన్యాసం చదవడానికి 50 నిమిషాలు పట్టింది. బడ్జెటు తరువాత ఆహారస్థితిని గూర్చి ప్రధాని ఒక ప్రకటన చేశారు. (బడ్జెటు ప్రసంగం, ఆహారస్థితిగూర్చి ప్రకటన నిన్నటి పత్రికలో ప్రకటింపబడెను.)

హౌస్‌కమిటీ ఎన్నిక

హౌస్‌కమిటీకి 6 గురు సభ్యులను సింగిల్ ట్రాన్సఫరబిల్ ఓటు పద్ధతిన ఎన్నుకోవలెనని ప్రధాని ఒక ప్రతిపాదన గావించెను. సభవారు ప్రతిపాదనను అంగీకరించగా ఎన్నిక సందర్భమున నామినేషనులు దాఖలుచేయడం ఆగస్టు 1 వ తేదీ మధ్యాహ్నం 1 గం॥లోగా జరగాలనీ, ఎన్నిక ఆగస్టు 6 వ తేదీని ఉ 11 గ. నుండి మధ్యాహ్నం 3 గం॥ వరకు జరుగునని అధ్యక్షుడు ప్రకటించాడు.

యం. యస్. యం. రైల్వే సిబ్బంది సంఘానికి కౌన్సిలునుండి ఒక సభ్యుని ఎన్నుకోవలెనని పబ్లికువర్క్సు మంత్రి శ్రీ భక్తవత్సలంగారు ప్రతిపాదించారు.

రైల్వే యిపుడు ప్రభుత్వంక్రింద వచ్చియున్న కారణమున ఆ రైల్వే సలహా సంఘము మరొక్కగా ఏర్పాటుచేయడం నిమయమై ప్రభుత్వం ఆలోచించునాయని డా॥ సర్ లక్ష్మణస్వామి మొదల్యారుగారు ప్రశ్నించగా ఆసంగతిని ప్రభుత్వం ఆలోచించగలదని మంత్రి ప్రస్యుత్తరం చెప్పాడు.

తీర్మానమును సభవారు ఆమోదించగా యీ ఎన్నికకు ఆగస్టు 1 తేదీ మధ్యాహ్నం 2 గంలోగా నామినేషన్లు అందాలనీ ఎన్నిక ఆగస్టు 7 వ తేదీ ఉదయం 11 నుండి 3 గంటల మధ్యకాలంలో సాధారణ ఓటింగు పద్ధతిని జరుగునని అధ్యక్షుడు తెలిపాడు.

బడ్జెటు చర్చకై ఆగస్టు 6, 7, 8 తేదీలందు కౌన్సిలుసభ జరుగునని ప్రకటించి అధ్యక్షస్థానానికి శ్రీ కే. నటరాజన్, డా॥ సర్ ఏ. లక్ష్మణస్వామి మొదల్యారు, శ్రీ యస్. రంగారెడ్డి, కె. టి. యం. అహ్మద్ ఇబ్రాహీమ్ సాహేబుగార్లను జూనియర్‌గా అధ్యక్షుడు నామినేటు చేశాడు. ఆతరువాత కౌన్సిలుసభ ఆగస్టు 6 వ తేదీ ఉదయం 11 గం. వరకు వాయిదా వేయబడెను.

మదరాసుకు మొక్కజొన్నలు

మదరాసు, జూలై 29 : నిన్న నేడు మదరాసుకు అమెరికానుండి సుమారు 17000 టన్నుల మొక్కజొన్నలు వచ్చినవి. ఈ మొత్తంలో 5000 టన్నులు మైసూరుకు పోవును.

ద. అమెరికానుంచి బియ్యంరాక

ద. అమెరికానుంచి 6 వేల టన్ల బియ్యం ప్రెస్సింగ్టన్ పోర్టు అనే నౌకలో మద్రాసు వచ్చాయి. మరి రెండు నావలలో 8,300 టన్నుల మొక్కజొన్నలు వచ్చాయి. ఇందులో 4 వేలు మైసూరు వెడతాయి.

ఓటరుల జాబితాలు

మదరాసు అసెంబ్లీ కౌన్సిలు నియోజకవర్గములలో పెక్కింటి ఓటరుల జాబితాలు కొత్తవి జులయి 2 వ తేదీన ప్రకటించబడినవి. మిగిలిన నియోజక వర్గాలని నవంబరు 15 లోగా ప్రకటింపబడగలవు. అందు పేర్లు లేకపోయినవారు చేర్పమని దరఖాస్తులు పెట్టుకొనేందుకు గడువు 1947 జూను 30 వరకు ఒసంగబడెను. ఒకని. వర్గంనుండి యింకో వర్గానికి మార్పుగోరిన వారు గూడా ఆ తేదీలోగానే దరఖాస్తులు పెట్టుకోవలెను. దరఖాస్తు రుసుము రూ 10. 1945 అక్టోబరు 31 వ తేదీ సరికి ఓటరు అర్హతగల వారిపోర్లు మాత్రమే అందు చేర్పబడును, అని ప్రభుత్వంవారు ప్రకటించిరి.

ఉద్యోగుల మార్పులు

ఆహారశాఖ డిప్టీ సెక్రటరీ సి. వి. నరశింహంగారు ఆగస్టు 1 నుండి ఒకనెల సెలవొసంగబడిరి.

రా॥ బహ॥ జె. సి. రయను, సహకార శాఖ జాయింటు రిజిస్ట్రారు ఆగస్టు 1 నుండి ఒకనెల సెలవొసంగబడిరి.

లెఫ్॥ కర్నల్॥ జి. వి. సత్యనారాయణమూర్తిగారు, మదరాసునగర పోలీసు మెడికలు ఆఫీసరుగ నియమింపబడిరి.

ఎం. శ్రీకాంత్ ప్రోతిగారు, కడపలోను, చ. మాధవరావుగారు పైదాపేటలోను హైవేసు డివిజనలు ఇంజనీర్లుగ నియమింపబడిరి. బి. సత్యనారాయణ పంతులుగారు ఇండియా ప్రభుత్వానికి మార్చబడిరి.

గుంటూరు డి. యం. ఓ. ఆర్. వెంకట్రావుగారిని, ఆర్. మణ్యంగంపిళ్లెగారి స్థానే కృష్ణా డి. యం. ఓ. గా వేశారు. పిళ్లెగార్ని జి. వి. సత్యనారాయణమూర్తిగారి స్థానే మదరాసు సిటీ పోలీసు మెడికల్ ఆఫీసరుగా వేశారు.

రావుసాహెబు కె. రామవర్మరాజాగారిని ఉత్తరఆర్కాడు కలెక్టరుగా ఖాన్ మహమ్మద్ మరీ మహమ్మద్‌గారి స్థానే వేశారు.

సర్వెంట్ కమీషన్ బోర్డు సెక్రటరీ పి. కె. జ్ఞానసుందరం మొదలియార్‌ని ఒక నెల పాటు సభ్యుడుగా నియమించారు.

వారిస్థానే సి. కృష్ణస్వామి చెట్టిగారు సెక్రటరీగా ఉంటారు.

సెలవునుంచి రావటంతోడనే కె. రాజరత్నంగారిని కర్నూలు ట్రెజరీకి నియమించారు. కర్నూలు ట్రెజరీలోని మీర్జా బేగ్ సలామీ బహదూర్‌గారిని ఎస్టేటు లాండు వర్కు నిమిత్తం విజయనగరానికి అబ్దుల్లాసాహేబుగారి స్థానే స్పెషలు డిప్టీ కలెక్టరుగా వేశారు.

బి. జోగప్పగారు సెలవునుంచి రావడంతోడనే జి. రామిరెడ్డిగారిస్థానే దత్తమండలాల ఆర్థికాభివృద్ధి సంఘ కార్యదర్శిగా వేశారు.

జి. రామిరెడ్డిగారిని అనంతపూరు జిల్లా సప్లయి ఆఫీసరుగా వేశారు.

మదరాసులోనున్న పి. డబ్ల్యు. యు. డి. పనివారికి రూ 50 లోపువారికి రూ 7 రూ 50 పై జీతం గలవారికి రూ 5 యిండ్లబేల అలవెన్సు యిచ్చుటకు ప్రభుత్వం వారు ఉత్తరువు చేసిరి.

ఆంధ్రరాష్ట్ర దీక్షాదిన ఉత్సవాలు

బెజవాడ సమావేశం

బెజవాడ, జులై 29: సర్కార్లు రాయలసీమ, వైజాగురాజ్యంలో కలిసి తీరుతాయనీ ఆ మహాదినం త్వరలో నే రానున్నదనీ ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘ ఆధ్వర్యంకింద "ఆంధ్రరాష్ట్రదినం" సందర్భంలో జరిగిన సభలో కాశీశ్వరావుగారు రుపన్యసిస్తూ అన్నారు.

రాజ్యాంగ పరిషత్తులో ఆంధ్రరాష్ట్ర సమస్య ఉత్తీర్ణం కాగలదని రాష్ట్రశేఖరంగారు బెజవాడ ఆదర్శప్రాయ మైనదనీ వీరు తెలియజేశారు.

ప్రొఫెసరు రంగాగారు ముచ్చటిస్తూ ఆంధ్రరాష్ట్రోద్యమం దేశ స్వాతంత్ర్యోద్యమంలో అంతర్భాగ మైనదేయనియూ అందువల్ల బ్రిటిషువారు భారతీయులకు అధికారాన్ని ఇచ్చివేయని సందర్భంలో రాగల స్వాతంత్ర్య సమరానికి సిద్ధపడాలనియూ వివరించారు. రామకోటయ్యగారునూ, కర్నూలు జాతీయ ముస్లిమైన బియభానీగారునూగూడ ఉపన్యసించారు.

అ. ప్రె.

వర్షములు లేనందున పరిపంటనష్టము

షుమారు ఒక నెలరోజులనుండి భద్రాచల ప్రాంతంలో వర్షపాతము లేనందున చెర్వులకు నీరురాక యింతవర్కు వరి నాట్లు పడలేదు. కాగైలు అన్నియూ పోయినవి. కేవలము చెర్వులమీద (వర్షాధారపు చెర్వులు) ఆధారపడే బీద్దరైతుల ఆందోళన యింతయని వ్రాయనలసికొరుచు. ముఖ్యముగా అధికారులు గమనించవలసిన విషయము.

మదనపల్లిలో పాలవారి సమ్మె

మదనపల్లిలో పాలు పెరుగు అమ్మేవారు హెచ్చుధరలు కావాలని 18 తేదీ నుంచీ సమ్మెచేస్తూవచ్చారని యీవరలో ప్రకటింపబడింది. ధరలు నిర్ణయించుడని కోరిన ఆహారసంఘమువారు సబ్ కలెక్టరు గారి అధ్యక్షతను 26 తేదీ సమావేశమై కొనుగోలుదార్లే వారివారి వైనంకొద్దీ ధరలు నిర్ణయించుకొని పాలూ, పెరుగూ కొనుక్కోవలసిందని నిర్ణయం చేశారు. ఇన్నిరోజులుగ కాఫీహోటళ్లు కాఫీ, టీ, చేయకుండా సమ్మెచేసినవారు, ఈ దినం నుంచీ వారి వైనంకొద్దీ కాఫీ, టీ, చేసి అమ్ముకున్నారు.

ముస్లిముల రాయబారము

మదనపల్లి ముస్లిములు ఖలీల్ రహ్మాన్, షా సాహేబ్‌గార్ల నాయకత్వాన తమకు రంజాన్ పండుగకుగాను స్పెషల్ కోటాలుగా గుడ్డలూ, ఆహారపదార్థాలూ, కిరసిన్ ఆయిల్ కావాలని సబ్ కలెక్టర్ ఐ. హెచ్. ఉస్మానీ గారివద్దకు రాయబారం వెళ్లారు. అధికారి సాంతముగ విని తగు రీతిని సహాయం చేస్తానని చెప్పినాడట.

మదరాసు ధరలు

మదరాసు, ఆగస్టు 1:

వేరుసెనగ: (531పా॥ 1-కి ఎక్సు కోస్తా గిడ్డంసులు) క్రొత్తరకం మెషిన్ పప్పు మదరాసువెల 97-0-0 ఇంగ్లీషు కొండి (500 పౌను గలది) 1-కి చెర్కురకంస్టాకులేదు. ఎక్సు పెల్లర్ (సేల్స్‌టాక్సుతోసహా) మదరాసు, నూనెధర 225-0-0 టెంకాయ నూనె 38 పౌనుగల డబ్బా 33-8-0 ఆముదము మిల్ డిలివరి ఎక్సు పెల్లరు పర్ ఇంగ్లీషుకొండి 500 పౌనులు గలది 270-0-0 వర్కెర: హళాసపేట 54-10-3 కాన్పూర్ 52-13-0, 53-2-0. ఉయ్యూరు 54-1-3.

బంగారు- వండి: నేటి మధ్యాహ్నం 1 గంటకు సవరను 1 కి ఎడ్వర్డు బొమ్మ వెల 65-8-0 పెట్లాబంగారు తులం 96-4-0 మూసబంగారు 95-0-0 సీమ వెండి తులము 100 కి (రెడి) 166-0-0 తులం వెండి 1 కి 1-11-0.

న్యూయార్కు దూది మార్కెటు

న్యూయార్కు, జూలై 31:

న్యూయార్కు దూది: అక్టోబరు 33.74/33.74 డిసంబరు 33.82/33.82 జనవరి 33.57/33.57 మార్చి 33 47/33.47 మే 33.08 / 33.08 జూలై 32.77/32.77 అక్టోబరు 31.10/31.10 డిశంబరు 30.90/30.90. జనవరి 30.83/28.83.

మిడ్లింగ్ వోజరు		34.53
అక్టోబర్	(గరిష్ఠధర)	33.74
	(కనిష్ఠధర)	31.95

అక్టోబరు వాయిదా ధరలు

నేటి ప్రారంభం వెల	32.08
నిన్న	32 40
నేటి ముగింపు వెల	33.74
నిన్న	31.74

గుంటూరు

గుంటూరు జాతీయ ముస్లిములు 19 వ తేదీ దేశభక్త వెంకటప్పయ్య పంతులు గారియింట్లో సమావేశమై పట్టణ జాతీయ ముస్లిం సంఘాన్ని ఏర్పాటుచేసుకొన్నారు. జనాబ్ మహమ్మద్ ఖాన్‌సాహెబ్ అధ్యక్షులు, షేక్ మస్తాన్, మౌలా అలీ ఖాన్‌గార్లు సంయుక్త కార్యదర్శులు, అబ్దుల్ ఖరీం సాహెబుగారు కోశాధిపతిగా ఎన్నుకోబడినారు. ముస్లిం ప్రజలను కాంగ్రెస్ సభ్యులుగా విరివిగా చేర్చుటకు తీసుకొనవలసిన చర్యలగురించి ఆలోచించారు.

తురిమెళ్ల

తెనాలి తాలూకా తురిమెళ్ల బోర్డు హైస్కూలు విద్యార్థి కాంగ్రెస్ కార్యవర్గం మన్నవ బసవపున్నయ్యగారి అధ్యక్షతను సమావేశమైంది. పరిసర గ్రామాల నుండి పాఠశాలకు వస్తూన్న విద్యార్థులకు మంచినీటి వసతులు పాఠశాలావరణములు కలిగించాలనీ, అదనంగా భవనముల నిర్మించాలనీ, రసాయన శాస్త్ర తరగతి విద్యార్థులకు తగిన సౌకర్యాలు అవసరమైన పరికరములు ఏర్పాటు చేయాలనీ కోరుతూ తీర్మానించారు.

చందాదార్లకు మనవి

తపాలా సమ్మెమూలంగా మనియార్డర్లు పంపడం వీలుపడదు కాబట్టి తమ చందా మొత్తములను చెక్కుల రూపంగాగాని, పోస్టల్ ఆర్డర్లుగా గాని క్రాస్‌చేసి (తమ చందా నంబర్లను వ్రాస్తూ) పంపవలెనని కోరుచున్నాము.

మేనేజరు.

ఆఫీసు పనివాళ్లు అలసట పోగొట్టుకొనవలెను

వర్తకం కోసము పరుగులెత్తడ మంటే, కష్టతరమైన పని అన్నమాట. అందువల్ల అధికమైన మానసిక శారీరకశక్తి వ్యయమగును ఈ అధికబలము చేకూర్చుకొనటానికి. జవసత్వముల నివ్వగలిగిన ఔషధం వారికి కావాలి. ఆ ఔషధము ప్రతి వైద్యుడూ 'వింకోలా' అనే జవబిస్తాడు. S. T. V.

శ్రేష్ఠమైన కాఫీ
ముడిగింజలు, వేయించినవి, పొడిచేసినవి
టోకుగాను, చిల్లరగాను
దొరకును.
మీ ఆర్డర్లను పంపుడు.
ప్లాంటర్సుకాఫీ ప్రొపగాండ
గుంటూరు.



N.F 7a
నోవిసాల్
జిజ్ఞాసారెసు కంపెనీ లిమిటెడ్
7, కాన్సిలీ హౌస్ స్ట్రీటు, కలకత్తా.
మదరాసు బ్రాంచి: నేషనల్ ఇన్‌షూరెన్సు బిల్డింగ్సు, 362, సైనాబజారురోడ్డు, ఎస్ప్లనేడ్
సబ్ ఆఫీసులు: బెంగుళూరు మరియు మధురై.

D.D.D
కురుపులకు
దుడుపులు, వ్రణములు బొబ్బలు, యెద్దిమా, యేనుగగడ్డి మొదలైన చర్మవ్యాధుల బాధ డి. డి. డి. (ప్రిస్క్రిప్షన్‌తో (D. D. D Prescription) అంతమొందింపకొనవచ్చును. అద్భుతమైన యీ మందు వ్రణము చర్మము లోపలికి చొచ్చుకొనిపోయి క్రిములను వెంటనే సంహరించి బాధను పోగొట్టును. పుండు నీడు పట్టి విషమయము కాకుండ యిది కాపాడును. డి. డి. డి. ప్రిస్క్రిప్షన్ (D. D. D. Prescription) యింద్రజాలమువలె పనిచేయును. డి.డి.డి. ప్రిస్క్రిప్షన్ (D. D. D. Prescription) కెమిస్టుల వద్దను షాపులలోను దొరుకును. మీ మందుసీసాను యెల్లప్పుడు ఒకటి దగ్గర నుంచికొనుడు.

ఏనుగగడ్డి మొటిమలు యెద్దిమా సమస్త చర్మ వ్యాధులను ఈఅద్భుతమైన ద్రవౌషధము పోగొట్టును

డి. డి. డి. ప్రిస్క్రిప్షన్
D.D.D. PRESCRIPTION

గర్భశోకరోగనివారిణి
ప్రతి వనితకు, గర్భశోకసంబంధమైన వ్యాధులనుండి విముక్తి కొసగి, ఆనందం చేకూర్చుతుంది.

సెంట్రల్ డిపో: రాయపేట మద్రాసు
నైజామ్‌రాష్ట్రానికి, ఆంధ్రజిల్లాలకు, తమిళనాడుకు ఏజెంట్లు:
సీతారామ జనరల్ స్టోర్స్,
సికింద్రాబాదు-బెజవాడ-మధుర.

మానవులం ఆరోగ్యము సౌఖ్యము
ప్రేయసీ! మన మిద్దరం చేరి యీబాల్యావస్థితిని తుదముట్టించుటకు విధితో పోరాడి జయించగలిగితే యెంత బాగుండును! మానవుడా! ఏల నిరాశకెంచెదవు? ఇచట డాక్టరు నారూవున్నాడు.

భగ్నమైన నీ జీవిత సౌఖ్యమును అతడు తిరిగి సమకూర్చగలడు. తిరిగి నీకు యౌవనశక్తి చేకూరినీవుదీర్ఘజీవిత సౌఖ్యం అనుభవింపగలవు.

డాక్టర్ నారు:—సుప్రసిద్ధ సెక్సు స్పెషలిస్టు, మీరు అందుబాటులో మద్రాసున వున్నాడు. మీరు దాంపత్యసౌఖ్య మనుభవింపలేక తీరరాని వ్యాధితో బాధపడుచున్నయెడల ఇపుడేవచ్చి డాక్టరు నారూను సంప్రదించుడు. డాక్టరు నారూ, సెక్సోలజిస్టు, "నారూస్ హాస్పిటల్" 24, బ్రాడ్వే, మదరాసు. స్త్రీపురుష గోప్యవ్యాధులలో నిపుణులు. మూలవ్యాధి ఆపరేషన్ లేకుండా కురుర్చబడును.

సంప్రదించు వేళలు: ఉ॥ 9 మొదలు 12గం॥ వరకు. సా॥ 4 మొ. రా॥ 8 గం॥ వరకు.
ఆదివారము ఉదయం 8 నుండి 12 గం॥ వరకు సాయంత్రము మూసివేయబడును.
సమాధానము వలయువారు తపాలాబిళ్లల పంపవలయును.
చికిత్స అతిరహస్యముగా సంచబడును.

మలేరియా, ఇన్‌ఫ్లూయంజా, తదితర జ్వరము లన్నిటికిని
బాట్లివాలా ఎగ్‌మిక్శ్చర్ మరియు మాత్రలు
వాడుడు. ఐ. ఎం. ఎస్. డాక్టరచే శిఫార్సుచేయబడినది. కెమిస్టులవద్దను, వర్తకులంతటాను మంచిలోను దొరకును.
సోల్ ఎజెంట్లు:—
P. M. PATNI & Co. PRINCESS STREET, BOMBAY. 2. TEL. ADD. LIGATURE.

Othello
LEAD PENCIL

సాటిలేని పెన్సిల్ కార్బన్.
ఇతర రకాలను మించినది.
ఫుల్ స్కేలు సైజు. ఒక ప్రక్క నీలము (బ్లూ).
బోసుగా గాని, చిల్లరగా గాని కొనుడము.
ఆలకాలు.

V. PERUMALL CHETTY & SONS
5, SHRINGERS STREET, G. T. MADRAS.

2-8-46 నుండి గొప్ప ప్రారంభము
సాగర్ లో (మద్రాసు)
శుక్ర, శని, ఆదివారములు మధ్యాహ్నము 3-15 లకు మ్యాటినీలు.
తిక్కినరోజులలో సా॥ 6-15 కు, రా॥ 9-30 కు, రెండు ఆటలు.
శోభనసమర్పణ
(రాజ్యంలోనూ, భరత్ మిలాప్ లోనూ కీర్తి నార్జించినది.)
మరియు
అనంతమరాతె
నటించిన
తారామతి
(హిందీ)
సత్యముకొరకు సర్వము పరిత్యజించిన
హరిశ్చంద్రుని పుణ్యగాథ.
ఫేమస్ ఫిలింస్ సర్క్యూట్ వారి విడుదల
హెడ్ ఆఫీసు:—నెల్లూరు.
బ్రాంచీలు:—మద్రాసు, బెజవాడ, ట్రిచీ, గుంటకల్లు.

బాంబే మ్యూచుయల్
లైఫ్ అష్యూరెన్సు సొసైటీ, లిమిటెడ్.
(స్థాపితము 1871.)
గత 75 సం॥ నుండి భారతదేశమునకు సేవచేయుచున్నది.
THE BOMBAY MUTUAL LIFE ASSURANCE SOCIETY, Ltd.
భారతదేశమున అనాదిగా నున్న గొప్ప మ్యూచుయల్ లైఫ్ ఆఫీసు.
1945 లో క్రొత్తవ్యాపారము రు 6¼ కోట్లు పైగా.
హెడ్ ఆఫీసు:
బాంబే మ్యూచుయల్ బిల్డింగు,
ఫోర్టు, బొంబాయి.
సరసమైన షరతులపై ఏజంట్లు కావలెను.
ఈ దిగువ అడ్రసుకు దరఖాస్తులను పంపుడు:
యస్. వీ. రామస్వామి అండ్ బ్రదర్సు,
మదరాసు రాజధాని, తిరువాన్కూరు, కొచ్చిన్ సంస్థానములకు చీఫ్ ఏజంట్లు:
బాంబే మ్యూచుయల్ బిల్డింగు, యెస్ప్లనేడ్, మదరాసు.

ఎస్. ఎస్. జలగోపాల్ మద్రాసునుండి రంగూనుకు
పై స్టీమరు ఈ పోర్టునుండి దిగువ తేదీ ప్రయాణము చేయును
మువారు 13అగస్టు 1946
రంగూనుకు పోదలచిన ప్రయాణీకులు ఐడెంటిటి సర్టిఫికెట్లు కలిగి వుండవలెను. యెవాక్యుయేషన్ ముందు బర్మాలో వ్యాపారస్తులు, భూస్వాములు, ఆస్తిపరులు (Merchants, Landowners and Propertyholders) గా మార్కు చేయబడినవారికి, ప్రొటెక్టర్ యెండార్సుమెంటు లేకుండగనే నేరుగా ఐడెంటిటీ సర్టిఫికెట్లు యివ్వబడును. బర్మా గవర్నమెంటువారిచే జారీచేయబడిన సర్టిఫికెట్లుగలవారుసహా తదితరు లందరి విషయములోను మద్రాసు, 73 పూనమల్లి హైరోడ్ సందలి ఎమిగ్రెంట్సు ప్రొటెక్టర్ గారి యెండార్సుమెంటు అవసరమై యున్నది.
ప్రయాణరుసుములు

	భోజనంతో.	భోజనం లేకుండా.
1-వ తరగతి	రు. 264/-	రు. 232/-
2-వ తరగతి	రు. 170/-	రు. 154/-
డెక్		రు. 32/-

సిండియా యేజంట్లయిన మద్రాసు, జార్జిటౌన్, 109, అంగప్పనాయకన్ వీధిలో
మెసర్సు, కె. పి. వి. షేక్ మహమ్మద్ రావుదర్ అండు కంపెనీ
వారివద్ద వెంటనే బుకింగు చేసికొనుడు.
Telegraphic Address: "JALANATH"
మరా:—వత్తిడి కలుగకుండుటకుగాను ప్రయాణికులు తగినంతముందుగా టిక్కెట్లను పొందవలెనని కోరబడుచున్నారు.

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, No. 7, Thambu Chetty St., G. T., Madras

మద్రాసు అసెంబ్లీ

ప్రశ్నోత్తరాలు

మద్రాసు, జూలై 31: మద్రాసు అసెంబ్లీ బడ్జెటు సమావేశం యీరోజున ఉదయం 11 గంటలకు స్పీకరు శ్రీ టి. శివషణ్ముగంగారి అధ్యక్షతను ప్రారంభమైనది. మొదట ప్రశ్నోత్తరాలు జరిగినవి.

పి. కే. మొహిద్దీన్ కుట్టిసాహెబు మదరాసు హైకోర్టు కొత్త ప్రధాన న్యాయమూర్తి నియామకం మంత్రులతో ఆలోచించిన తరువాత జరిగినదా అనే ప్రశ్నకు ప్రధాని సమాధానం తెలుపుతూ ఆ నియామకం రాజుగారుచేసి గవర్నరు సర్ హెన్రీ వైట్ గారికి తెలపడమైనదనీ ఆ పదవిలో భారతీయుని నియమించే విషయమై అపుడు ఆలోచన జరిగిందో లేదో ప్రభుత్వానికి తెలియదనీ చెప్పాడు. అది గాక అపుడు కాంగ్రెసు ప్రభుత్వము అధికారానికి రాలేదని కూడా అన్నాడు.

రాష్ట్రంలో పలుచోట్లలో క్రిమినల్ లా సవరణ చట్టము వేళరక్షణ చట్టముల ననుసరించి అనేక అరెస్టులు జరుగుచున్నవనే సంగతి ప్రభుత్వానికి తెలియదనీ ప్రజాశాంతి రక్షణ నిమిత్తం సాధారణ శాసనములనే ఉపయోగించు కోవాలిగాని దేశరక్షణ నిబంధనలపై ఆధారపడవద్దని జిల్లాపోలీసు అధికారులకు ఉత్తరువు చేసినట్లు ప్రధాని అదే సభ్యుడు వేసిన వేరొక ప్రశ్నకు సమాధానం చెప్పాడు.

నంద్యాలలో అరెస్టులు

నంద్యాలలో మే 9 వ తేదీని వస్త్రాలు కొనటానికై వెళ్లిన జనులను కొందరిని అరెస్టు చేయడం జరిగినదాయనీ అందుకు కారణమేమనీ శ్రీ నివర్తి వెంకటసుబ్బయ్యగారు పరిశ్రమలు కార్మికశాఖా మంత్రిని ప్రశ్నించారు.

ఆంగ్లబూటీ జరుగనేమో యనే భయం కలిగిన కారణమున పోలీసులు 7 గురిని వెంకయ్య, తిమ్మప్ప, నరసింహం, తిమ్మన్న, తుళశన్న, వెంకటేశం మున్నగు వారిని అరెస్టు చేశారనీ ఈ విషయమై కొన్ని విజ్ఞప్తులు కూడా ఆ పట్టణవాసులనుండి వచ్చాయనీ పరిశ్రమలశాఖామంత్రి బదులుచెప్పాడు.

గుంటూరుప్రభుత్వ ఆసుపత్రిలో సబ్ అసిస్టెంటు సర్జనుగానుండిన డా॥ సి. రామదాస్ గారిని 1942 సంవత్సరంలో రాజకీయ కారణాలవల్ల ఉద్యోగంనుండి తొలగించుటగూర్చి ఏదైనా విజ్ఞాపన ప్రభుత్వానికి అందినదా? అలా విజ్ఞాపన అందినట్లయితే ప్రభుత్వం ఆవిషయమై యెట్టి చర్య తీసుకొనదలచియున్నది. అని ఏ. కామేశ్వరరావుగారు ప్రశ్నించారు. ఆవిషయం రహస్యం. గనుక ఏమీ చెప్పలేదని ఆరోగ్యశాఖా మంత్రిణి చెప్పింది.

ముస్లిం ధర్మాదాయాలు హిందువులు కానియితరుల ధర్మాలుకూడా హిందూమత ధర్మాదాయాల చట్టముక్రింద తెచ్చుటకు ఆ చట్టం సవరింపబడునా యని అలా జరగకపోతే ముస్లిం వాకఫ్ అనగా ధర్మాలను కంట్రోలుచేయుటకు ఒక ప్రత్యేకశాసనం చేయడమగునాయని హెచ్. యస్. హుసేన్ సాహెబుగారు అడిగారు. అట్టిఉద్దేశ్యం ప్రస్తుతమే మీ లేదని ధర్మాదాయాల మంత్రి శ్రీ కోటిరెడ్డిగారు బదులుచెప్పారు

ఖదరాసు పాలసప్లయి యూనియను పాలవారికి యిచ్చిన అడ్వాన్సుమొత్తాల విషయంలో నష్టమేమైనా చేకూరినదాయని శ్రీ యస్. యస్. వరదాచారిగారి ప్రశ్నకు వ్యవసాయ శాఖామంత్రి బదులు తెలుపుతు అట్టి నష్టమేమీ కలగలేదని చెప్పారు.

వస్తువిక్రయంపన్ను

వస్తు విక్రయం పన్ను వసూళ్లు కొందరి విషయంలో నిలిపివేసిరా, ఎందుకు నిలిపివేసిరి, రెవెన్యూబోర్డువారితో సంప్రదించి నిలిపిరా, ఎంతనష్టం వచ్చిందని వరదాచారిగారు ప్రశ్నింపగా, రెవెన్యూ మంత్రి కరంశుగారు బదులు చెప్పుచు కమిషను ఏజెంటులవద్ద వసూలు చేయుట న్యాయవిరుద్ధమని ఆక్షేపణలు రాగా, ఆ వసూలు తాత్కాలికంగా నిలిపితిమిగాని, అందువల్ల అర్ధకోటి నష్టం వచ్చిందనుట సరికాదనియు, యీ పన్నుచట్టం ఆమలు జరుపు పద్ధతుల న్యాయక్రమ పద్ధతులు లోపముల గూర్చి విచారింప ప్రత్యేకోద్యోగిని నియమించితిమనియు, తెలిపిరి.

రాజ్యాంగ పరిషత్తు సభ్యులఎన్నిక ప్రకటన

ప్రశ్నోత్తరాలు జరిగిన తరువాత స్పీకరుగారు రాజ్యాంగ పరిషత్తుకు ఎన్నుకోబడిన 49 మంది సభ్యుల పేర్లను ప్రకటించి వారు తమ అధికార పత్రాలను తన వద్దనుండి స్వయంగా గాని లేక ఏజెంటు ద్వారాగాని బడయవచ్చునని చెప్పారు.

అనంతరం ప్రధాని శ్రీ టంగుటూరి ప్రకాశంగారు 1946-47 సంవత్సర బడ్జటును సభలో ప్రతిపాదించారు.

[బడ్జటు ఉపన్యాసం, దాని వివరాలు నిన్నటిపత్రికలో ప్రచురింపబడియున్నవి.]

కమిటీలకు ఎన్నికలు

పబ్లిక్ అక్కౌంట్సు కమిటీకి 9 గురు సభ్యుల ఎన్నికకు ప్రధాని ప్రతిపాదించగా కమిటీ లన్నిటికి అభ్యర్థు నామినేషను తేదీ ఆగస్టు 5 అని స్పీకరు ప్రకటించారు. హౌసు కమిటీకి ఆర్గురు సభ్యుల్ని, ఇండస్ట్రియల్ పోర్టుకు ఒక సభ్యుణ్ణి, యం. యస్. యం. లోకల్ అడ్వైజరీ కమిటీకి ఒక సభ్యుణ్ణి ఎన్నుకోవాలని స్పీకరు, గిరి, భక్తవత్సలంగారలు ప్రతిపాదించారు. అసంబద్ధమైన వాటిగన్న ఎక్కువ నామినేషనులు వస్తే ఎన్నిక జరుపుతామని స్పీకరు ప్రకటించారు.

ఛెయిర్మన్ పేనల్

జేసం అమీరుద్దీన్, కె. వరదాచారి, పి. నరేశన్, ఛత్రిలేగారలను ఛెయిర్మన్ పేనల్ గా స్పీకరు ప్రకటించి సభను రెండో తేదీకి వాయిదా వేశారు.

ప్రాంతీయ భాషలో విద్య నేర్పుట

ప్రాంతీయభాషలో విద్య నేర్పవలెనని విద్యామంత్రిగారి ఉత్తరువుగూర్చి అనేక అనుబంధ ప్రశ్నలు వేయబడినవి. విద్యామంత్రిగారి ఉత్తరువులన మదరాసులో నున్న మళయాళీలకు చాల కష్టం కలుగుచున్నదని పోకరుగారు సూచించిరి. తెలుగువారికిగూడ చాలకష్టమగుచున్నట్లు మంత్రిగారివద్దకు విన్నపాలు రాలేదా యని కళా వెంకటరావుగారు తెలుగులో ప్రశ్నించగా, ప్రశ్న అందరికి అర్థంకాలేదని కొందరు సభ్యులనటచే స్పీకరు వెంకటరావుగారిని ఇంగ్లీషులో ప్రశ్నింపగోరిరి. వారు ఇంగ్లీషులో అడిగిరి. ఉర్దూలో చెప్పకున్న ముస్లిములకు కష్టంగా నుండునని మహబూబు అలిబేగుగారు సూచించిరి.

ప్రధాని—ముస్లిములు ఏప్రాంతంలో నున్నారో ఆప్రాంతం భాష బాగుగనె రుంగుదురు. వారికేమీ కష్టముండదు.

అలిబేగు—ఆంధ్రజిల్లాలలో ముస్లిములకు ప్రాథమిక విద్య ఉర్దూలోనే చెప్పుచున్నారని ప్రధానికి తెలియునా?

ప్రధాని — ఉర్దూలో చెప్పడం ప్రారంభించినప్పటినుండియే చిక్కుపడింది. అంతకు ముందు ప్రజలు ఐకమత్యంతో అన్నదమ్ములవలె నుండేవారు, ఉర్దూలో విద్య నేర్పడం మొదలుపెట్టినప్పటినుండి భేదాలు ప్రత్యేకత ప్రారంభమయినవి. పోకరుగారు మళయాళదేశంలో ముస్లిములకు ఉర్దూతప్ప యింకోభాష తెలియదనగా, మళయాళం ముస్లిములకు మళయాళంతప్ప యింకోభాష తెలియదని పోకరుగారికి తెలుసు నాకు తెలుసును.

పోకరు: ముస్లిములకు అక్కరలేని భాషలో విద్య నేర్పి వారి కాభాష బలవంతంచేయడం చాల అక్రమం దౌర్జన్యం.

ప్రధాని: వారు నేర్చియున్నభాషలో చదువుకోమనడం అక్రమంకాదు. బలవంతం ఏమీలేదు. రానిభాష నేర్చుకోమని ఎవ్వరిని కోరడంలేదు. అన్నాప్రగడ కామేశ్వరరావుగారు ఆంధ్ర ముస్లిముల తెలుగు ఉర్దూ కలిభాషను ప్రధాని ఎరుగునాయని ప్రశ్నించి కొన్ని వాక్యాలనేసరికి సభవారంతా నవ్విరి.

శాసనసభ్యులలో ముస్లిము ప్రతినిధులు తమ ముస్లిము బిడ్డలేభాషలో విద్య నేర్చుకోవాలో నిర్ణయించుటకు అధికారం యిమ్మని 'మహబూబు అలిబేగుగారు సూచించిరి. విద్యావిధానం మార్పు విషయమున వివిధ సంఘాలవారిని ముందుగ సంప్రదించాలని హమీదుఖానుగారు సూచింపగ, ఎన్నోవిషయాలు అన్ని సంఘాలతో సంప్రదించంది చేయవలసి వస్తుందని, అట్టి భరాసా ఏమి యివ్వలేమని ప్రధాని తెలిపెను.

ఇంకో ప్రశ్నకు బదులు చెప్పుచు, విద్యామంత్రిగారి ఉత్తరువు తమ అనుమతి పైనే జారీచేయబడిందనియు, తాను బలపరిచితిననియు, ఏ సంఘానికైన యిబ్బంది కలిగినదని తెలిసినచో విచారింతుమనియు చెప్పిరి.

ప్రకటన

కొల్లూరులో మా ఆంధ్ర దినపత్రిక, సచిత్ర వార, భారతి మాసపత్రికలను వారి స్వంత బాధ్యతపై అమ్ముటకు శ్రీ పి. రాఘవరాజు గారిని ది 1-8-1943 నుండి మా న్యూస్ వెండరుగా నియమించినాము.

* * *

రాయదుర్గములో మా ఆంధ్ర దినపత్రిక, సచిత్రవార, భారతి మాసపత్రికలను వారి స్వంత బాధ్యతపై అమ్ముటకు శ్రీ యస్. నీలకంఠయ్యగారిని శ్రీ యస్. విరూపాక్షయ్యగారి స్థానే మా న్యూస్ వెండరుగా ది 1-8-1946 నుండినియమించినాము. మేనేజరు.

MEMORY OF Quality STAYS LONG AFTER PRICE IS FORGOTTEN
బ్లడ్ విటా: నీరసించి బలహీనపరచు వ్యాధులు కన్నిటికి సుపయోగపడును. మన భారతప్రజలలోనూటికి 70మంది దైనందిన కృత్యములను చేయుచున్నప్పటికి నిజముగా ఆరోగ్యముచెడి, అన్నివిధములైన అంటువ్యాధులు, అస్థిసంబంధమైన వ్యాధులకు లోనగుచున్నారని వైద్యశాస్త్రప్రవీణులు అభిప్రాయపడుచున్నారు. భారతప్రజానీకములో సామాన్యముగా నున్న వ్యాధులు, క్షయ, మలేరియా, కామెర, జ్వరము, ప్రేగులు సంబంధమైనవ్యాధులు, పాలిపోవుట, జీవశక్తిలోపించుట మున్నగునవిగాయున్నవి.

బ్లడ్ విటా: దీనియందు సమపాళ్లలో విటమిన్, ఖనిజద్రవ్యములు, నిరూపితమైన వైద్యగుణము గల అమూల్యములగు దేశీయ ఓషధులు చేరియున్నవి.

బ్లడ్ విటా: అనగా చేతనత్వము, జవసత్వములు, మంచి ఆరోగ్యము. ఏ వయసులోనైనా, స్త్రీపురుషులు, అన్నిరుతువులలో, వ్యాధులు, అంటువ్యాధులను నిరోధించు శక్తికలిగియుండుట యని గ్రహింపవలెను. కోరినవారికి వివరములుగల కేటలాగు, డాక్టరు కరపత్రములు పంపబడును.

BLOOD-VITA
Adhyaksha Haltar Babu's
MEDICAL RESEARCH LABORATORY
P.23, CENTRAL AVENUE, CALCUTTA.

డిస్ట్రిబ్యూటర్లు:
సౌత్ ఇండియా కార్పొరేషన్ (మద్రాసు) లిమిటెడ్, 80, శెంబుదాస్ వీధి, మద్రాసు.

బ్యాండుసరిగావుం
చేస్తుందండి. ఎక్కువకాలమువరకువాడుకు
SONGSTER
GRAMOPHONE NEEDLES
Made by
J. STEAD & Co. Ltd., SHEFFIELD, Eng.

గుళ్లుమార్కు
అహ్మదాంజినము
బాధపడుచున్న మానవులకోసమే అమూల్యతాయత నివ్వనది
అహమ్మదాంజన్ డిపో,
పో. బా. నెం. 654, రాయపేట, మద్రాసు.

స్త్రీలసంబంధమైన
వ్యాధులన్నిటికి
పలువైన ఈ లాబాడ్కు తీలయ కలుగు
అన్నిరకముల గర్భాశయవ్యాధులకును,
తదితరములగు వివిధవ్యాధులకును తామ
దాణమువలె పనిచేయును.
మీ కిమిక్షు నడగండి.
విజయ ఫార్మసీ, తిరుచూరు.

VIJAYA
GYNAECINOL
A TONIC FOR UTERINE TONIC

కుమారన్
శ్రేష్ఠమైన కాఫీ
త్రాగి ఆనందించుడు
తయారుచేసినది.
కుమారన్ కాఫీ వర్క్సు,
శేలం.

చల్లనిది, అలసటను
తీర్చునది,
సువాసనగలది.



నీ నిత్య వాడుకకు
ఎండగానున్నరోజున నీనొసటను, మెడను, చేతులను తాతావారి ఓడికొలోన్‌తో మెల్లగా రాచుకొనుము. దానిచల్లని, జిల్లుమను తాకికి నిన్ను ఎండ వేడిమినుంచి కాపాడి అలసటను పోగొట్టును. ఎండుపల్లనన్నగ్గా, దాని సున్నితమైన సువాసన చల్లని మలయమారుతమ్ము పీల్చుటవలె ఉండును.
దుష్కర శీతోష్ణస్థితిలో అది నీకు నవీనతను ఇచ్చి శైత్యోపచారము చేయును. నీ అలంకారపు బల్లమీద ఎల్లప్పుడు ఒక బుడ్డిని ఉంచి, దీనిని నిత్యము వాడుము.
తాతావారి ఓడికొలోన్
ది తాతా ఆయిల్ మిల్స్ కంపెనీ, లిమిటెడ్.

అయిల్ మిల్లు యజమానులకు వరప్రసాదము
లాహోరు 35, చాంబర్లెయిన్ రోడ్డు మీదనున్న కమర్షియల్ యింజనీరింగు కంపెనీవారిచే తయారుచేయబడిన నూనె మరల తాలూకు విడిభాగముల (Spare Parts) సుపయోగించినట్లయితే, మీకు వెనుకటికంటె 100 కి 10 పాళ్లు పెచ్చు నూనె లభించునని పూచీయిచ్చుచున్నాము. వీరు అన్నిరకములైన దేశీయ, విదేశీయ ఎక్సుపెల్లర్లు వాటి విడిభాగములు తయారుచేయు సుప్రసిద్ధ మాన్యుఫాక్చరర్లు.
The Commercial Engineering Co.,
35, Chamberlain Road, LAHORE.

టెలిగ్రాం: "GAIN" తిరుచినాపల్లిలో ఫ్యాక్టరీ: ట్రిచ్చి.
క్రొత్తషరావు అంగడి
మా
ఒరిజినల్ రంగూన్, బర్మా స్టార్ డైమండ్లు
ఇతర రకముల డైమండ్లున్ను
సకల నగలకు నకిపోవునవి దొరకు చోటు

A. కామాక్షిశెట్టి,
షరావు వ్యాపారము, పెద్దబజారు వీధి, తిరుచినాపల్లి.
వివరములకు క్యాటలాగు ఇనాము.
నోటు:— తిరుచినాపల్లిలో ప్రసిద్ధిపొందిన ఒరిజినల్ కల్చర్ డైమండ్ వ్యాపారముచేయు నా బావమరిది శ్రీ శో. అరుణాచలం శెట్టిగారితో సుమారు 25 సంవత్సరములు ఉండి ఇప్పుడు స్వంతముగ క్రొత్త వ్యాపారము ప్రారంభించినది జ్ఞాపకముచేసి, తమయొక్క విశ్వాసమున్ను ఆర్డర్లున్ను, ఎప్పుడున్ను ఎదురుచూచుచున్నాను.